ANDHRAJYOTHY

ఆంధ్రజ్యోతి



కుమరం భీం
జిల్లా వార్తలు

8

శుక్రవారం 19 జూలై 2024

ఉద్యానవనశాఖ ఆధ్వర్యంలో వనమహోత్సవం



కాగజ్‌నగర్‌లో వనమహోత్సవంలో పాల్గొన్న అధికారులు

కాగజ్‌నగర్/దహెగాం, జూలై 18: ఉద్యానవనశాఖ ఆధ్వర్యంలో గురువారం వనమహోత్సవ కార్యక్రమాన్ని కాగజ్‌నగర్‌లో, దహెగాం మండలంలోని పోలంపల్లిలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఉద్యానవన అధికారిణి శాంతిప్రియ మాట్లాడుతూ సంప్రదాయ పంటలతో పోలిస్తే ఇందులో అధికఆదాయం పొందవచ్చన్నారు. ఉద్యానవశాఖద్వారా మొక్కలను ఉచితంగా అందజేయడంతోపాటు ఎకరానికి రూ.2100, అంతర పంటలసాగుకు ఎకరానికి రూ.2100 నాలుగు సంవత్సరాలవరకు అందజేస్తామన్నారు. కార్యక్రమంలో మాట్రిక్స్ ఆయిల్‌పామ్ కంపెనీ ఫీల్డు అధికారి గౌతం రమేష్, రైతులు పాల్గొన్నారు.

మూడోప్లాట్‌ఫాంపై టికెట్‌కౌంటర్ ఏర్పాటు చేయాలి



రైల్వే చీఫ్ కమర్షియల్ ఇన్‌స్పెక్టర్‌కు వినతిపత్రం అందజేస్తున్న సీనియర్ సిటిజన్లు

కాగజ్‌నగర్ టౌన్, జూలై 18: కాగజ్‌నగర్ రైల్వే స్టేషన్‌లోని మూడోనెంబరు ప్లాట్‌ఫాంపై టికెట్ కౌంటర్ ఏర్పాటుచేయాలని సీనియర్ సిటిజన్ సభ్యులు గురువారం రైల్వే చీఫ్ కమర్షియల్ ఇన్‌స్పెక్టర్ కైలాష్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇటీవల నిర్మించిన మూడోప్లాట్‌ఫాంపై టికెట్‌కౌంటర్ లేకపోవటంతో వృద్ధులు, పిల్లలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. వినతిపత్రం అందించిన వారిలో కార్యదర్శి మూర్తి సత్యనారాయణ, రమణయ్య, మూర్తి, నాగేశ్వర్‌రావు, ఎల్లాగౌడ్, కోటేశ్వర్‌రావు తదితరులున్నారు.

నేడు వాహనాలకు వేలం

కాగజ్‌నగర్ టౌన్, జూలై 18: కాగజ్‌నగర్ ఎక్సైజ్ పరిధిలో వివిధకేసుల్లో పట్టుబడిన వాహనాలకు శుక్రవారం ఉదయం 11గంటలకు కాగజ్‌నగర్ ఎక్సైజ్ కార్యాలయంలో వేలం నిర్వహిస్తున్నట్టు ఎక్సైజ్ సీఐ రవి తెలిపారు. ఆసక్తిగలవారు వేలం రుసుములో 50శాతంనగదును డిపాజిట్ చేయాలని కోరారు.

విద్యార్థికి అభినందన

ఆసిఫాబాద్ రూరల్, జూలై 18: ఈనెల 29నుంచి మహబూబ్‌నగర్ జిల్లా జడ్చర్లలో జరుగనున్న ఎస్‌జీఎఫ్ క్రికెట్ పోటీలకు ఆసిఫాబాద్ లోని ఎస్టీమేరీ స్కూల్ పాఠశాల విద్యార్థి శివకృష్ణ ఎంపికయ్యాడు. ఈ సందర్భంగా డీఈవో అశోక్, కార్యదర్శి సాంబశివరావు, జిల్లాగిరిజన క్రీడలఅధికారి మీనారెడ్డి, హెచ్ఎం శ్రీనివాస్, పూర్ణచందర్, కరస్పాండెంట్ ఝాన్సీ, ప్రిన్సిపాల్ మేరీకేవీ, ఉపాధ్యాయులు థామస్, రాకేష్, కిరణ్, అర్చనకుమారి విద్యార్థిని అభినందించారు.

సీసీ రోడ్డు నిర్మాణానికి భూమిపూజ

బెజ్జూరు, జూలై 18:మండలకేంద్రంలో గురువారం ఎమ్మెల్సీ దండెవిఠల్ సీసీరోడ్డు నిర్మాణానికి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా రోడ్డు పనులను త్వరగా పూర్తిచేయాలన్నారు. కార్యక్రమంలో హర్షద్, అన్సర్‌హుస్సేన్,రమేష్, సురేష్‌గౌడ్ పాల్గొన్నారు.

రైతుల్లో హర్షాతిరేకం



- రుణమాఫీతో జిల్లాలో లక్షా19వేల మందికి లబ్ధి
- ఈ నెలాఖరులోగా లక్షన్నర, ఆగస్టులో రూ.2లక్షల లోపు మాఫీ
- రేషన్‌కార్డు కాకుండా పట్టాపాసుపుస్తకం ఆధారంగా మాఫీచేస్తే మెజార్టీ రైతులకు ప్రయోజనం
- జిల్లాలోని రైతు వేదికల్లో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సంబరాలు

చింతలమానేపల్లి, జూలై 18: రాష్ట్ర ప్రభుత్వం రైతు రుణమాఫీ షెడ్యూల్ రిలీజ్ చేసింది. లక్షలోపు ఉన్న రుణాలను మాఫీ చేయడంతో రైతులు ఆనందం వ్యక్తం చేస్తు న్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రుణాలను మాఫీ చేస్తామని సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించిన మాదిరిగానే గురువారం దానికి సంబంధించిన ప్రక్రియను ప్రారంభించారు. రేషన్‌కార్డుతో సంబంధం లేకుండా రూ.2లక్షల లోపు ఉన్న రైతులందరి రుణాలను మాఫీ చేయనున్నారు. దీంతో ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న రైతులు ఊపిరి పీల్చుకున్నట్లైంది. పాత లోన్లు క్లియర్ కానుండడంతో కొత్త లోన్లు తీసుకోవచ్చని రైతులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

● మొదటి విడతలో రూ.లక్షలోపు మాఫీ..

2018 డిసెంబరు 12నుంచి 2023 డిసెంబరు9 వరకు వివిధ బ్యాంకుల్లో క్రాప్ లోన్లు తీసుకొని పెండింగ్‌లో ఉన్న రైతుల ఖాతాల్లో గురువారం కాంగ్రెస్ ప్రభుత్వం డబ్బులు జమ చేసింది. అయితే రూ.లక్షలోపు ఉన్న రైతుల రుణాలను మొదటగా మాఫీ చేసింది. జిల్లాలో 22,000 మంది లక్షలోపు అర్హతగల రైతులు ఉండగా వారందరికీ రుణ మాఫీ అయింది. ఇందుకు రూ.722కోట్ల అవసరం అవుతాయని అధికారులు అంచనా వేస్తున్నారు. అర్హులైన రైతులు 1,19,000మంది రైతులు ఉన్నారు. రూ.లక్ష నుంచి లక్షన్నరలోపు రుణాలను ఈ నెలాఖరులోగా, రూ.2లక్షల రుణాలను ఆగస్టులోగా మాఫీ చేస్తామని సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు.

● రైతు వేదికల్లో సంబరాలు..

జిల్లాలోని రైతు వేదికల్లో మొదటి విడతలో భాగంగా రూ.లక్ష లోపు కల్గిన రైతుల రుణాలు మాఫీ అయిన సందర్భంగా సంబరాలు నిర్వహించారు. మండల వ్యవసాయ, ఇతర అధికారులు, ప్రజాప్రతినిధులు ఆయాక్లస్టర్ల ఏఈవోలు, రైతులు సంబరాల్లో పాల్గొన్నారు.

● రేషన్‌కార్డుతో సంబంధం లేకుండా..

జిల్లాలోని చాలామంది రైతులకు రేషన్‌కార్డుతో సంబంధం లేకుండా రుణాలను మాఫీచేస్తే మెజార్టీ రైతులకు రుణాలు మాఫీ అవుతాయి. కొన్నేళ్ల నుంచి కొత్త రేషన్ కార్డులు ఇవ్వకపోవడంతో చాలామంది రైతులు కుటుంబసభ్యుల పేర్లు ఒకే రేషన్ కార్డులో ఉన్నాయి. ఇందులో చాలామంది పెళ్లిళ్ల చేసుకొని వేరే ఉంటున్నా వారు ఒక్కటే రేషన్‌కార్డులో ఉన్నారు. పట్టా పాసు పుస్తకం ఆధారంగానే మాఫీ చేస్తే మెజార్టీ రైతులకు ప్రయోజనం చేకూరనుంది.

సైబర్ మోసాలపై అప్రమత్తంగా ఉండాలి: ఎస్పీ



మాట్లాడుతున్న ఎస్పీ శ్రీనివాసరావు

ఆసిఫాబాద్, జూలై 18: సైబర్ మోసాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్పీ డీవీ శ్రీనివాసరావు అన్నారు. గురువారం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వంచేపట్టిన రైతురుణ మాఫీ కార్యక్రమం నేపథ్యంలో కొందరు సైబర్‌నేరస్తులు ఏదో ఒకబ్యాంకు పేరిట, వాట్సాప్‌యాప్ ప్రొఫైల్ బ్యాంకు పేరు, బ్యాంకుఫిక్చర్ లోగోతో వాట్సాప్ యాప్‌లో ఏపీకే ఫైల్ పంపిస్తున్నారన్నారు. దీన్ని మనం యాక్సెప్ట్ చేస్తే మన వాట్సాప్ యాప్ వాళ్ల కంట్రోల్‌కి వెళ్లి పోతుందన్నారు. అంతే కాకుండా మన కాంటాక్ట్‌లో ఉన్న ప్రతి ఒక్కరికి మెస్సెజ్ వెళ్తుందన్నారు. దీన్నిద్వారా సైబర్ నేరస్తులు మన గూగుల్‌పే, ఫోన్‌పే, యూపీఐద్వారా డబ్బులు దోచేస్తున్నారన్నారు. ట్రెండింగ్‌లో ఉన్న టాపిక్ ద్వారా ఏపీకే ఫైల్‌లు పంపి డబ్బులు కొట్టేస్తున్నారన్నారు. ఏపీకే ఫైల్ వస్తే మీరు ఎట్టి పరిస్థితుల్లో ఓపెన్ చేయకూడదని, మీ వాట్సాప్‌యాప్ పనిచేయకుంటే వెంటనే రీఇన్‌స్టాల్ చేసి రిపోర్టు ఆప్షన్‌లో రిపోర్టు చేయాలన్నారు. ఎవరైనా ఏదైనానేరానికి గురైన వెంటనే ఎలాంటి ఆలస్యం చేయకుండా 1930కికాల్ చేయాలని, లేదా www.cybercrime.gov.in లో రిపోర్టు చేయాలన్నారు. వీలైనంత తొందరగా దగ్గరలోని పోలీసుస్టేషన్‌లో రిపోర్టు చేయాలన్నారు.

జిల్లాలో మొదటి విడత రుణమాఫీ పూర్తి



కార్యక్రమంలో పాల్గొన్న కలెక్టర్, అదనపు కలెక్టర్, అధికారులు, రైతులు

ఆసిఫాబాద్‌రూరల్, జూలై 18: జిల్లాలో మొదటి విడత రుణమాఫీ పూర్తైనట్లు కలెక్టర్ వెంకటేష్ దోత్రే తెలిపారు. రుణమాఫీ నిధులు విడుదల వేడుకల సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి ప్రారంభించిన వర్చువల్ కార్యక్రమంలో జిల్లాకేంద్రంలోని రైతువేదికలో అదనపు కలెక్టర్ దీపక్ తివారి, దాసరి వేణు, జిల్లా లీడ్‌బ్యాంకు మేనేజర్ జోషి, జిల్లా వ్యవసాయాధికారి శ్రీనివాసరావు, హార్టికల్చర్ అధికారివెంకటేష్, జిల్లా విద్యుత్‌శాఖాధికారి వాసుదేవ్‌తో కలిసి పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలోని 15మండలాల్లో 22వేల రైతులకు రుణమాఫీ మొదటి విడతగా పూర్తైందన్నారు. రైతులు రుణాలను సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా ఎదగాలన్నారు. అనంతరం రైతులకు స్వీట్స్ పంచారు. కార్యక్రమంలో ఏవో ఖాదర్‌హుస్సేన్, ఏఈవోలు చిరంజీవి, రాము తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీ కార్మికుల భిక్షాటన



భిక్షాటన చేస్తున్న పంచాయతీ కార్మికులు

బెజ్జూరు, జూలై 18: సమస్యలు పరిష్కరించాలని, ఎనిమిది నెలలుగా పెండింగ్‌లోఉన్న వేతనాలు ఇవ్వాలని గురువారం మండలకేంద్రంలో సీఐటీయూ ఆధ్వర్యంలో పంచాయతీ కార్మికులు భిక్షాటన చేశారు. ఎనిమిది నెలలుగా వేతనాలు రాక దుర్భరజీవితం గడుపుతున్నా అధికారులు స్పందించడం లేదని ఆరోపించారు. కార్యక్రమంలో కార్మికులు, నాయకులు వసంత్, భాస్కర్, శైలేష్, సలీం, నాగేష్, పూర్ణచందర్, తిరుపతి, శంకర్, రమేష్ పాల్గొన్నారు.

అర్హతగల ప్రతి రైతుకు రుణమాఫీ అందాలి: కలెక్టర్



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ వెంకటేష్ దోత్రే

ఆసిఫాబాద్, జూలై 18: ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అందిస్తున్న రైతురుణమాఫీ పథకాన్ని జిల్లాలో అర్హతగల ప్రతి రైతుకు అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ వెంకటేష్‌దోత్రే అన్నారు. గురువారం కలెక్టరేట్‌లో గల వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి అదనపు కలెక్టర్ దాసరివేణు, జిల్లావ్యవసాయాధికారి శ్రీనివాసరావు, లీడ్ డిస్ట్రిక్ మేనేజర్ రాజేశ్వర్‌జోషితో కలిసి బ్యాంకు అధికారులతో సమా వేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 1.35లక్షల మంది రైతులు రుణమాఫీ పొందడానికి అర్హత కలిగి ఉన్నారన్నారు. మొదటివిడతలో లక్షరూపాయలలోపు రుణ మాఫీ పొందే రైతులు 22వేలమంది ఉన్నారన్నారు. వీరికి గురువారం సాయంత్రంవరకు ముఖ్యమంత్రి వర్చువల్ విధానం ద్వారా రైతు రుణమాఫీ పథకాన్ని ప్రారంభిస్తారన్నారు. బ్యాంకు అధికారులు రైతు ఖాతాల్లో జమ అయిన మొత్తాన్ని ఎలాంటి షరతులు లేకుండా రైతులకు అందించాలన్నారు. ఇతర రుణాలతో ఈ నగదుకు సంబంధం లేకుండా జిల్లా వ్యవసాయాధికారులు సమన్వయంతో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలిగించకుండా రుణమాఫీ మొత్తాన్ని అందించాలని తెలిపారు. స్టేట్‌బ్యాంకుఆఫ్ ఇండియా, తెలంగాణ గ్రామీణ బ్యాంకులో అధిక మొత్తం ఖాతాలు ఉన్నాయని, రైతుల సౌకర్యార్థం ప్రత్యేక కౌంటర్లతో పాటు రైతుల సందేహాలకు ఫిర్యాదు బాక్సులను ఏర్పాటు చేయాలని తెలిపారు. రైతు సంక్షేమం దృష్ట్యా ప్రభుత్వం అందిస్తున్న రుణమాఫీ పథకాన్ని జిల్లాలో ఎలాంటి అంత రాయం లేకుండా విజయవంతం చేసే దిశగా అధికారులు కృషి చేయా లని తెలిపారు. కార్యక్రమంలో సంబంధితశాఖల అధికారులు పాల్గొన్నారు.

భావితరాలకు స్వచ్ఛ వాతావరణాన్ని అందించాలి



మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ దీపక్ తివారి



బట్టసంచ బ్యాగులను ఆవిష్కరిస్తున్న అదనపు కలెక్టర్, ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే

కాగజ్‌నగర్, జూలై 18: భావితరాలకు కాలుష్యం లేని స్వచ్ఛ వాతావరణాన్ని అందించాలని జిల్లా అదనపుకలెక్టర్ దీపక్ తివారి అన్నారు. గురువారం కాగజ్‌నగర్ మున్సిపాల్టీలోని 29 వార్డులో వనమహోత్సవ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ మొక్కలు నాటే కార్యక్రమంలో అంతా భాగస్వాములు కావాలన్నారు. ఆదిలాబాద్ ఎమ్మెల్సీ దండే విఠల్ మాట్లాడుతూ మొక్కలతో వాతావరణంలో సమతుల్యత ఏర్పడుతుందన్నారు. తద్వారా భావితరాల వారికి మనుగడ ఉంటుందన్నారు. వార్డు ప్రజలు తమవంతు బాధ్యతగా వనమహోత్సవంలో పాల్గొన్నాలన్నారు. ఎమ్మెల్యే పాల్వాయి హరీష్‌బాబు మాట్లాడుతూ వన మహోత్సవంలో మొక్కలు నాటడమే కాకుండా వాటి సంరక్షణ బాధ్యతకూడా తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్‌పర్సన్ షమీన్ సుల్తానా, మున్సిపల్ కమిషనర్ అంజయ్య, ఆయా వార్డుల కౌన్సిలర్లు పాల్గొన్నారు.

కాంట్రాక్టు కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి

జైపూర్, జూలై 18: సింగరేణిలో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషిచేస్తామని రాష్ట్ర మినిమంవేజ్ అడ్వైజర్‌బోర్డు ఛైర్మన్, ఐఎన్‌టీయూసీ నాయకుడు జనక్‌ప్రసాద్ పేర్కొన్నారు. గురువారం ఎస్టీపీపీలో పవర్‌ప్లాంట్ కాంట్రాక్టు లేబర్‌యూనియన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జెండా ఆవిష్కరించి మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం తనను గుర్తించి ఈపదవిలో నియమించడం అదృష్టంగా భావిస్తున్నానన్నారు. పవర్‌ప్లాంట్‌లో సుమా రుగా 200మంది కార్మికులు పనిచేస్తున్నారని వారికి రావాల్సిన వేజెస్ విషయంలో, వెల్ఫేర్, హెల్త్‌పట్ల వారిహక్కుల సాధనకోసం ముందుండి పరిష్కరిస్తానన్నారు. జీతాలపెంపు విషయంలో వంద రోజుల్లో కొలిక్కితీసుకువస్తానని హామీఇచ్చారు. ఈ సందర్భంగా కాంట్రాక్టు కార్మికులు పలుసమస్యలను ఆయన దృష్టికి తీసుకువెళ్లారు. కార్యక్రమంలో అధ్యక్షుడు పేరంరమేష్, ప్లాంట్ ఇన్‌చార్జీ రాకేష్‌గౌడ్, శ్రీనివాస్, మధు, కృష్ణ, శ్రావణ్, రమేష్‌మనోజ్, శ్రీనివాస్, మధుకర్ తదితరులు పాల్గొన్నారు.

రక్షణకే మొదటి ప్రాధాన్యం: జీఎం

మందమర్రిటౌన్, జూలై 18: గనులు డిపార్టుమెంట్లలో రక్షణకే మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని, అధికారులు, ఉద్యోగులు విధిగా రక్షణ సూత్రాలు పాటిస్తూ విధులు నిర్వహించాలని మందమర్రి జీఎం మనోహర్ తెలిపారు. గురువారం సాయంత్రం జీఎం కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. అధికారులు ఎప్పటికప్పుడు రక్షణపై సమీక్షలు నిర్వహిస్తూ రక్షణ సూత్రాలు పాటించేలా చూడాలన్నారు. వర్షాకాలంలో ఓసీపీల్లో పొంచిఉన్న ప్రమాదాలను గుర్తించి తగినచర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎస్‌వోటూజీఎం రాజేశ్వర్‌రెడ్డి, అన్నిగనుల మేనేజర్లు, రక్షణాధికారులు, హెచ్‌వోడీలు పాల్గొన్నారు.



రక్షణ అవార్డ్స్ కమిటీ పర్యటన

శ్రీరాంపూర్, జూలై 18: శ్రీరాంపూర్ ఏరియాలోని ఓసీపీ గనిని రక్షణ అవార్డ్స్ కమిటీ గురువారం తనిఖీ చేసింది. కమిటీ ఛైర్మన్ సౌత్‌సెంట్రల్ జోన్ డీడీఎంఎస్(మైనింగ్) బి వెంకన్న, కమిటీ సభ్యులు అనురాగ్ శేఖర్ దూబే, రవీంద్ర పి గత్వార్, మనోరంజన్ మహలి, సురేష్ మూర్తి, డాక్టర్ రితేష్ సందర్శించారు. ఛైర్మన్ ఆధ్వర్యంలో ఓసీపీలో మొక్కలు నాటారు. అనంతరం కమిటీఛైర్మన్ మాట్లాడుతూ, సింగరేణివ్యాప్తంగా నాలుగుగనుల నుంచి దరఖాస్తులు అందగా, శ్రీరాంపూర్ ఓసీపీని తనిఖీ చేసేందుకు వచ్చామన్నారు. భారీయంత్రాల్లో వినియోగించే ఆటోమేటిక్ ఫైర్‌డిటెక్షన్ అండ్‌సప్రెషన్ సిస్టం పనితీరు, ఎఫ్లియంట్ ట్రీట్‌మెంట్ ప్లాంట్ పనితీరును, ఉపరితల గనిలో పనిచేస్తున్న ఇంజనీర్లు కమిటీ సభ్యులకు వివరించారు. సీపీఆర్ చేసే విధానాన్ని ప్రదర్శించారు. బొగ్గు ఉత్పత్తి చేస్తున్న ప్రదేశాలను పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా వివరించారు. గనిలో రికార్డులను పరిశీలించారు. కార్యక్రమంలో ఏరియా ఇన్‌చార్జి మేనేజర్ ఎం శ్రీనివాస్, పీవో టి శ్రీనివాస్, అధికారుల సంఘం ఏరియా అధ్యక్షుడు కె వెంకటేశ్వర్ రెడ్డి, అపెక్స్ కమిటీ సభ్యుడు ఏవీ రెడ్డి, గని మేనేజర్ బ్రహ్మాజీ, రక్షణాధికారి శ్రీనివాస్, పిట్ కార్యదర్శి లచ్చన్న, తదితరులు పాల్గొన్నారు.



మొక్క నాటుతున్న వెంకన్న

యూనియన్ల నాయకుల ముందస్తు అరెస్ట్



చిక్కడపల్లి పోలీస్‌స్టేషన్‌లో ఉన్న ఏఐటీయూసీ నాయకులు

శ్రీరాంపూర్/మందమర్రిటౌన్/రామకృష్ణాపూర్, జూలై 18: సింగరేణికి చెందిన బొగ్గు గనులవేలం నిరసిస్తూ ఏఐటీయూసీ, సీఐటీయూ, తదితర యూనియన్ల ఆధ్వర్యంలో గురువారం హైదరాబాద్‌లోని రాజ్‌భవన్ ముట్టడించేందుకు ప్రయత్నించగా, వారిని పోలీసులు ముందస్తుగా అరెస్ట్‌చేసి సమీప పోలీస్‌స్టేషన్లకు తరలించారు. అరెస్టయిన వారిలో ఏఐటీయూసీ రాష్ట్రఅధ్యక్షుడు ఎండీ యూసఫ్, సింగరేణికాలరీస్‌వర్కర్స్ యూనియన్ రాష్ట్రఅధ్యక్షుడు వి సీతారామయ్య, ఉప ప్రధానకార్యదర్శులు కందికట్ల వీరభద్రయ్య, ముష్కె సమ్మయ్య, కేంద్రకార్యదర్శి అక్బర్‌అలీ, శ్రీరాంపూర్ బ్రాంచ్‌కార్యదర్శి ఎస్‌కె బాజీసైదా, బ్రాంచ్‌ఉపాధ్యక్షుడు కొట్టె కిషన్‌రావు, కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ బెల్లంపల్లి రీజియన్ కార్యదర్శి అఫ్రోజ్‌ఖాన్, సీఐటీయూ ప్రధాన కార్యదర్శి మందా నర్సింహారావు, తదితరులున్నారు. ఈ అరెస్టులను ఆయా యూనియన్లకు చెందిన నాయకులు ఖండించారు. బొగ్గు గనుల వేలాన్ని నిలిపి వేయాలని డిమాండ్ చేశారు.

కాసిపేట: అక్రమ అరెస్టులు అప్రజాస్వామికమని ఏఐటీయూసీ బెల్లంపల్లి బ్రాంచ్ కార్యదర్శి దాగంమల్లేష్ అన్నారు. బొగ్గుగనుల ప్రైవేటీకరణను వెంటనే విరమించుకోవాలని డిమాండ్‌చేశారు. లేకుంటే ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. అధ్యక్షుడు ఎండీయూసఫ్, వాసిరెడ్డి సీతారామయ్యను అరెస్టు చేయడం సరైంది కాదని వెంటనే వారిని విడుదల చేయాలన్నారు. మీనుగులక్ష్మీనారాయణ, బియ్యాల వెంకటస్వామి,తిరుపతిగౌడ్, నాగేశ్వర్‌రావు తదితరులు అరెస్టు అయిన వారిలో ఉన్నారు.

'బాధ్యులైన అధికారులపై చర్యలు తీసుకోవాలి'

శ్రీరాంపూర్, జూలై 18: రామగుండం-3 ఏరియా ఓసీపీ-2లో మట్టికూలిన ఘటనలో ఇద్దరు కార్మికులు చనిపోవడం దురదృష్టకరమని, ఈ ఘటనకు బాధ్యులైన అధికారులపై కఠినచర్యలు తీసుకోవాలని హెచ్ఎంఎస్ ప్రధానకార్యదర్శి ఎండీ రియాజ్ అహ్మద్ డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆయన సీఎండీ ఎన్ బలరాంకు గురువారం లేఖ రాశారు. వర్షం కురుస్తున్న సమయంలో పనిచేయించడం సరికాదన్నారు. ఓసీపీ-2 ఘటనకు బాధ్యులైన అధికారులను మైన్స్ యాక్ట్ ప్రకారం శిక్షించి, మళ్లీ ఇలాంటి ప్రమాదాలు జరుగకుండా రక్షణ చర్యలు చేపట్టాలని ఆయన కోరారు.

మృతుల కుటుంబాలను ఆదుకోవాలి

మందమర్రిటౌన్: గోదావరిఖనిలో ఆర్జీ 3 ఓసీపీ 2లో పైపులైన్ లీకేజీ పనులను చేస్తుండగా ఓబీ సైడ్‌వాల్ కూలి మృతిచెందిన వెంకటేశ్వర్లు, విద్యాసాగర్ కుటుంబాలను యాజమాన్యం ఆదుకోవాలని ఐఎన్‌టీయూసీ సెక్రటరీ జనరల్, కనీస వేతనాల మండలి ఛైర్మన్ జనక్ ప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. ఎక్స్‌గ్రేషియా వెంటనే చెల్లించాలని కోరారు.

సింగరేణి పరీక్షలకు సర్వం సిద్ధం

శ్రీరాంపూర్, జూలై 18: ఈనెల20న నిర్వహించనున్న సింగరేణి ఉద్యోగ పరీక్షలకు సర్వంసిద్ధం చేసినట్లు సీఎండీ ఎన్ బలరాం తెలిపారు. ఈ మేరకు ఆయన ఒక పత్రికా ప్రకటన విడుదలచేశారు. 10కేటగిరీల్లో 272 ఎక్స్‌టర్నల్ పోస్టులకు 18665మంది పోటీ పడుతున్నారని, హైదరాబాద్‌లోని 12 కేంద్రాల్లో పరీక్షలు నిర్వహిస్తున్నామన్నారు. అభ్యర్థులకు హాల్ టికెట్లు ఇప్పటికే జారీ చేశామన్నారు. ఎవరైనా ఉద్యోగాల విషయంలో మభ్యపెడితే సింగరేణి విజిలెన్స్ పోలీసుశాఖ దృష్టికి తీసుకురావాలని కోరారు.

ప్రతి ఒక్కరూ విధిగా మొక్కలు నాటాలి



మొక్క నాటుతున్న కలెక్టర్ వెంటేష్ దోత్రే, అదనపు కలెక్టర్ దీపక్ తివారి

ఆసిఫాబాద్ రూరల్, జూలై 18: వాతావరణ కాలుష్య నివారణ కోసం ప్రతి ఒక్కరూ విధిగా మొక్కలు నాటాలని కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. వనమహోత్సవంలో భాగంగా గురువారం రైతువేదికవద్ద ఆయన మొక్కలు నాటారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వన మహోత్సవంలో ప్రతిఒక్కరూ మొక్కలు నాటి వాటి సంరక్షణకు బాధ్యతలు తీసుకోవాలన్నారు. ఆయనవెంట అదనపుకలెక్టర్ దీపక్‌తివారి, కమిషనర్ భుజంగరావు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేను కలిసిన ఎస్సీ సెల్ రాష్ట్ర కన్వీనర్

మందమర్రిటౌన్, జూలై 18: బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్‌ను ఎస్సీ సెల్ రాష్ట్ర కన్వీనర్‌గా నియామకమైన మందమర్రికిచెందిన ఆకారపు రమేష్ గురువారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఎమ్మెల్యేకు పుష్పగుచ్ఛం అందించి సన్మానించారు. ఆకారం రమేష్‌ను మాలమహానాడు సంఘం నాయకులు సన్మానించారు. జిల్లా అధ్యక్షుడు గజ్జెల్లి లక్ష్మణ్, చెన్నూరు అధ్యక్షుడు శీలం వెంకటేష్, లక్ష్మణ్, వేణు, తదితరులు పాల్గొన్నారు.

అటవీ అధికారుల దాడులు ఆపాలి

కోటపల్లి, జూలై 18: పోడు సాగుదారులపైన అటవీ శాఖ అధికారుల దాడులను ఆపాలని సీపీఎం జిల్లా కార్యదర్శి సంకె రవి అన్నారు. గురువారం సర్వాయిపేటలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. పోడు సాగుదారులందరికి హక్కు పత్రాలు ఇవ్వాల్సిన బాధ్యత కేంద్ర, రాష్ట్ర ప్రభు త్వాలపై ఉందన్నారు. బొప్పారంలో పోడు సాగుదారుల పత్తి పంటను అటవీ అధికారులు గడ్డి మందు కొట్టి ధ్వంసం చేయడాన్ని ఖండిస్తున్నా మన్నారు. ఎమ్మెల్యే జోక్యం చేసుకుని పేదలకు న్యాయం చేయాలని కోరారు. దూలం శ్రీనివాస్, కావిరి రవి, ఎర్మ పున్నం పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న సీపీఎం నాయకులు

వ్యాధులు ప్రబలకుండా ప్రజలను అప్రమత్తం చేయాలి

జైపూర్, జూలై 18: సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ప్రజలను అప్రమత్తం చేయాలని జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్‌రావు పేర్కొన్నారు. గురువారం ఇందారంలో పారిశుధ్య పనులను పరిశీలించారు. గ్రామంలో చెత్తాచెదారం, ప్లాస్టిక్ వ్యర్థాలు లేకుండా పరిశుభ్రంగా ఉంచాలని, మురుగు కాలువల్లో దోమలు పెరగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. అనంతరం టేకుమట్ల రైతు వేదిక వద్ద పారిశుధ్య పనులను పరిశీలించి సూచనలు చేశారు. ఎంపీడీవో సత్యనారాయణ, ఏఎస్ఎం కృష్ణవేణి, పంచాయతీ కార్యదర్శులు సుమన్,శ్రావణిలు ఉన్నారు.

సైన్స్‌పై విద్యార్థులకు అవగాహన

నెన్నెల, జూలై 18: గ్రామీణ విద్యార్థుల్లో శాస్త్రీయ విజ్ఞానం, పరిశీలనాత్మక శక్తిని పెంపొందించాలనే లక్ష్యంతో సంచార ప్రయోగశాల కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్టు జిల్లా జిజ్ఞాస సంచార ప్రయోగశాల నిర్వాహకులు సాయికుమార్, సంపత్‌లు తెలిపారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం విద్యార్థులకు మానవ శరీరం, అంతర్గత అవయవాల పని తీరు, ప్రయోగ పరికరాల విధానంపై వివరించారు. హెచ్‌ఎం డి. ప్రకాష్‌రావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సైబర్ నేరగాళ్ళ నుంచి అప్రమత్తంగా ఉండాలి

నస్పూర్, జూలై 18: రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న రుణమాఫీ పథకంలో భాగంగా కొందరు సైబర్ నేరగాళ్లు రైతులను మోసం చేసే ప్రయత్నాలు జరిగే అవకాశాలున్నాయని, రైతులు అప్రమత్తంగా ఉండాలని మంచిర్యాల రూరల్ సీఐ ఆకుల అశోక్ ఒక ప్రకటనలో సూచించారు. బ్యాంకు పేరిట వాట్సాప్ ప్రొఫైల్ బ్యాంకు పేరు, లోగో పంపిస్తారని, దానికి ఓపెన్ చేస్తే సైబర్ నేరగాళ్ళ చేతిలోకి బ్యాంకు వివరాలు వెళతాయన్నారు. దీని ద్వారా ఖాతాలోని సొమ్మును దోచుకుంటారన్నారు. ఎవరైనా మోసానికి గురైతే వెంటనే 1930 నంబరుకు కాల్ చేయడంతో పాటు సైబర్ క్రైమ్‌లో రిపోర్టు ఇవ్వాలని సీఐ ఆకుల అశోక్ సూచించారు.

గీతా నిలయంలో హవన యజ్ఞం

నస్పూర్, జూలై 18 : వేంకటేశ్వర ఆలయ ప్రాంగణంలోని గీతా ప్రశాంతి నిలయంలో గురువారం ప్రత్యేక పూజలు జరిగాయి. గణపతి, నవ గ్రహాల, నాగదేవతల పూజలతో పాటు, హవనయజ్ఞం కార్యక్రమాలు నిర్వహించారు. భగద్గీతలోని ఒకటో అధ్యాయం నుంచి ఆరు అధ్యాయాల వరకు పారాయణం చేశారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాల వితరణ, అన్నదానం నిర్వహించారు. వచ్చే నెల 15వ తేదీ వరకు 62 రోజుల దీక్ష ప్రతి ద్వాదశికి గీతా హవన యజ్ఞ హోమం నిర్వహిస్తామని మధ్భవ ద్గీత సత్సంగం వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షుడు భక్త దాసరి రాజేశం తెలిపారు. సొసైటీ కన్వీనర్ డిడి ప్రసాద్, ప్రధాన కార్యదర్శి మారేపల్లి సారయ్య, కార్యదర్శి రాంబాబు, ఆర్ మల్లేష్, రాజన్న, నారాయణ, మల్లేష్, సత్యవతి, లక్ష్మి, స్వర్ణకుమారి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ప్లేట్ల పంపిణీ

కోటపల్లి, జూలై 18: మండలంలోని అన్నారం ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులకు గురువారం మంచిర్యాలకు చెందిన రిటైర్డు టీచర్ తుల వెంకటేశ్వర్‌రావు అతని తల్లిదండ్రులు తుల లక్ష్మీనర్సయ్య- వెంకటమ్మల జ్ఞాపకార్థం విద్యార్థులకు మధ్యాహ్న భోజన ప్లేట్లను పంపిణీ చేశారు. హెచ్‌ఎం రమేష్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అక్రమంగా తరలిస్తున్న ఎరువుల పట్టివేత


ఎరువులను స్వాధీనం చేసుకుంటున్న పోలీసులు

చెన్నూరు, జూలై 18: చెన్నూరు పట్టణం నుంచి అక్రమంగా తరలిస్తున్న 200 ఎరువుల బస్తాలను స్వాధీనం చేసుకున్నట్లు సీఐ రవీందర్ తెలిపారు. పట్టణం నుంచి మహారాష్ట్రకు అక్రమంగా ఎరువలను తరలిస్తున్నారనే సమాచారం మేరకు గురువారం జాతీయ రహదారి 63పై వాహనాలను తనిఖీ చేస్తుండగా నాలుగు వాహనాల్లో 200 యూరియా, డీఏపీ బస్తాలను తరలిస్తున్నట్లు గుర్తించామన్నారు. రశీదులు లేకుండా తరలిస్తున్న వాహనాలను పోలీస్ స్టేషన్‌కు తరలించి విచారించగా పట్టణంలోని కామాక్షి ట్రేడర్స్, లక్ష్మీవెంకటేశ్వర ఎరువుల దుకాణాల డీలర్లు మహారాష్ట్రకు తరలి స్తున్నట్లు తేలిందన్నారు. వ్యవసాయ శాఖ అధికారులకు సమాచారం ఇచ్చినట్లు ఆయన పేర్కొన్నారు. చెన్నూరు పట్టణం నుంచి ఇతర ప్రాంతాలకు రవాణా జరుగుతున్న ఎరువులపై విచారణ చేపడతామని చెన్నూరు వ్యవసాయాధికారి శ్రీనివాస్ తెలిపారు. గురువారం రాత్రి పోలీసులు స్వాధీనం చేసుకున్న ఎరువులను పరిశీలించారు. ఆన్‌లైన్ బిల్లులు ఇవ్వకుండా తెల్ల కాగితంపై బిల్లు ఇచ్చిన డీలర్లపై శాఖాపరమైన చర్యలు తీసుకుంటామన్నారు.

ముఖ్యమంత్రి చిత్రపటానికి ఆర్ఎంపీల క్షీరాభిషేకం


కోటపల్లిలో సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న ఆర్ఎంపీలు

కోటపల్లి, జూలై 18: రాష్ట్ర వ్యాప్తంగా ఆర్ఎంపీ, పీఎంపీలకు శిక్షణ ఇచ్చి సర్టిఫికెట్లు అందజేస్తామని ప్రకటించిన సందర్భంగా మండల ఆర్ఎంపీ వైద్యులు గురువారం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చిత్రపటానికి కోటపల్లిలో క్షీరాభిషేకం చేశారు. అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వొద్ది మధుకర్, గాదె శ్రీనివాస్‌లు మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం రేవంత్ రెడ్డి సానుకూల ప్రకటన చేయడం ఆనందంగా ఉందన్నారు. రమేష్, శంకర్, ప్రశాంత్, లింగరాజు, నవీన్,సతీష్, శంకర్, సంతోష్ పాల్గొన్నారు.

నెన్నెల: గ్రామీణ వైద్యులకు శిక్షణ ఇచ్చి ధ్రువపత్రాలు అందించాలని ప్రభుత్వం నిర్ణయించడంపై ఆర్ఎంపీ, పీఎంపీలు హర్షం వ్యక్తం చేశారు. గ్రామీణ అనుభవ వైద్యుల సంఘం ఆధ్వర్యంలో మండల కేంద్రంలో సమావేశం ఏర్పాటు చేసి సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. శిక్షణ కార్యక్రమాన్ని సత్వరం ప్రారంభించాలని కోరారు. సంఘం మండల అధ్యక్షుడు రమేష్, సభ్యులు మొండయ్య, పురుషోత్తం, సునీల్, ప్రకాష్, ఆకుల శ్రీనివాస్ తదితరులు హాజయరయ్యారు.

సామాజిక తనిఖీ ప్రజావేదిక


సామాజిక తనిఖీ ప్రజావేదిక నిర్వహిస్తున్న అధికారులు

కన్నెపల్లి, జూలై 18: మండల పరిషత్ కార్యాలయంలో గురువారం ఉపాధిహామీ సామాజిక తనిఖీ ప్రజావేదికను అడిషనల్ డీఆర్‌డీవో దత్త రావు, డీవీవో కిరణ్, అంబుడ్స్‌మెన్ శివారం ఆధ్వర్యంలో నిర్వహించారు. 2023-24లో మొత్తం రూ. 16628044లకు పనులు జరిగాయన్నారు. ఈ తనిఖీలో పలు అవకతవకలు జరగగా పెనాల్టీ రూ.1000, రికవరీ రూ. 19,364కు ఆదేశించామన్నారు. ఎంపీడీవో గంగామోహన్, ఏపీవో శ్రీనివాస్, ఎస్ఆర్‌పీలు రాఘవులు, కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్‌లు పాల్గొన్నారు.

యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

● పోలీసుల ఆధ్వర్యంలో పాఠశాలలో అవగాహన



విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న ఎస్ఐ శ్వేత, నస్పూర్‌లో అవగాహన కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎస్సై సుగుణాకర్, మాట్లాడుతున్న సీఐ అఫ్జలొద్దీన్

బెల్లంపల్లి, జూలై 18: ప్రతీ ఒక్కరు గంజాయి, మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని రూరల్ సీఐ అఫ్జలొద్దీన్ పేర్కొన్నారు. గురువారం పట్టణంలోని 2 గ్రౌండ్‌లో డ్రగ్స్, మత్తు పదార్థాల నిర్మూలనపై అవగాహన కల్పించారు. సీఐ మాట్లాడుతూ యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని, శ్రద్ధగా చదువుకోవాలన్నారు. గంజాయి, డ్రగ్స్ అలవాటు పడితే జీవితాలు అంధకారమవుతాయన్నారు. ఎవరికైనా గంజాయి, మత్తు పదార్థాలు ఉన్నట్లు తెలిస్తే పోలీసులకు సమాచారం అందించాలన్నారు.

హాజీపూర్: యువత చెడు వ్యసనాలకు బానిస కావద్దని, బంగారు భవిష్యత్‌ను కోల్పోవద్దని ఎస్ఐ సురేష్ అన్నారు. వేంపల్లిలోని ఎస్ఆర్ఆర్ కళాశాల విద్యార్థులకు మత్తు పదార్థాల నివారణపై అవగాహన కల్పించారు. ఎస్ఐ మాట్లాడుతూ విద్యార్థులు లక్ష్యాన్ని ఎంచుకుని దాన్ని సాధించేందుకు కృషి చేయాలన్నారు. కష్టపడి చదివి ఉద్యోగాలు సాధించి తల్లిదండ్రులు కన్న కలలను నెరవేర్చాలన్నారు.

చెన్నూరు: మైనార్టీ గురుకుల బాలుర పాఠశాలలో డ్రగ్స్ నిర్మూలనపై ఎస్ఐ శ్వేత విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఎస్ఐ మాట్లాడుతూ యువత గంజాయి, ఇతర మత్తు పదార్థాలకు బానిసలై జీవితాలను నాశనం చేసుకోవదన్నారు. శ్రద్ధగా చదువుకుంటే మంచి స్థాయికి చేరుకుంటారని తెలిపారు. ఎస్ఐ సుబ్బారావు, పోలీసులు పాల్గొన్నారు.

కోటపల్లి: మత్తు పదార్థాలు, మాదక ద్రవ్యాలకు విద్యార్థులు దూరంగా ఉండాలని ఎస్ఐ రాజేందర్ అన్నారు. పారుపెల్లి ఉన్నత పాఠశాలలో మాదక ద్రవ్యాల నిర్మూలనపై అవగాహన కల్పించారు. ఆయన మాట్లాడుతూ యువత మత్తుకు అలవాటు పడి జీవితాన్ని నాశనం చేసుకోవద్దని కోరారు. హెచ్ఎం పోగాకు వెంకటేశ్వర్, పాల్గొన్నారు.

నెన్నెల: జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు మాదక ద్రవ్యాల నిర్మూలనపై పోలీసులు అవగాహన కల్పించారు. డ్రగ్స్ వాడితే కలిగే అనర్థాలపై ఎస్సై ప్రసాద్ ప్లకార్డులతో వివరించారు. డ్రగ్స్‌కు బానిసైతే భవిష్యత్తులో ఆరోగ్య, మానసిక సమస్యలు తలెత్తుతాయని తెలిపారు.

శ్రీరాంపూర్: మత్తు పదార్థాల నిర్మూలనకు ప్రతి ఒక్కరూ పాటుపడాలని ఎస్ఐ సంతోష్ పేర్కొన్నారు. విశ్వశాంతి పాఠశాలలో అవగాహన సదస్సు నిర్వహించారు. గంజాయి, డ్రగ్స్ వినియోగాన్ని యువత స్టేటస్ సింబల్‌గా భావిస్తున్నారని, ఒక్కసారి మత్తుకు బానిస అయితే కోలుకోలేరన్నారు. మత్తులో వాహనాలు నడిపితే ప్రమాదాలు జరుగుతాయని, ఆత్మహత్య ఆలోచనలు కలుగుతాయని, ఇతరులపై దాడులు, హత్యలు, దొంగతనాలు చేస్తారని తెలిపారు.

నస్పూర్: విద్యార్థులు చెడు అలవాట్లకు బానిసై భవిష్యత్ నాశనం చేసుకోవద్దని సీసీసీ నస్పూర్ ఎస్సై సుగుణాకర్ అన్నారు. సింగరేణి పాలిటెక్నిక్ కాలేజ్‌లో గంజాయి నిర్మూలనపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఎస్సై మాట్లాడుతూ మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలన్నారు. గంజాయి లాంటి మత్తు పదార్థాలు ఎక్కడ అమ్మినా పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు.

కన్నెపల్లి: మండల కేంద్రంలోని ఆటోస్టాండ్ వద్ద మత్తు పదార్థాలు, గంజాయి నివారణపై ఎస్ఐ గంగారాం అవగాహన కల్పించారు. ఆయన మాట్లాడుతూ డ్రగ్స్, గంజాయి, ఇతర మత్తు పదార్థాలకు బానిస కావద్దన్నారు.

జన్నారం: ఆశ్రమ పాఠశాలలో మత్తు పదార్థాల నిర్మూలనపై ఎస్ఐ రాజవర్ధన్ అవగాహన కల్పించారు. విద్యార్థులు చెడు వ్యసనాలకు, మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని సూచించారు. శ్రద్ధగా చదువుకుని ఉన్నత స్థాయికి చేరుకోవాలని సూచించారు.

దండేపల్లి: యువత, విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని ఎస్సై ఉదయ్‌కిరణ్ సూచించారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అవగాహన కల్పించారు. గంజాయి, మాదక ద్రవ్యాలకు బానిసై జీవితాన్ని నాశనం చేసుకోవద్దన్నారు. తల్లిదండ్రులు గురువుల మాట వినాలన్నారు. ప్రధానోపాధ్యాయుడు శంకర్‌గౌడ్ పాల్గొన్నారు.

కాసిపేట: దేవాపూర్‌లోని అంబేద్కర్ చౌక్ వద్ద ఆటో డ్రైవర్లు, యువకులకు మత్తు పదార్థాల నిర్మూలనపై ఎస్ఐ ఆంజనేయులు గురువారం అవగాహన కల్పించారు. విద్యార్థులు, యువకులు చదువుపై దృష్టి సారించాలన్నారు.

మందమర్రిరూరల్: విద్యార్థులు మత్తు పదార్థాలకు బానిస కావద్దని ఎస్ఐ రాజశేఖర్ పేర్కొన్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మత్తు పదార్థాల నివారణపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఆయన మాట్లాడుతూ యువకులు, యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలన్నారు. ప్రిన్సిపాల్ కె. కృష్ణయ్య పాల్గొన్నారు.

మంచిర్యాల అర్బన్: యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని ఏసీపీ ప్రకాష్ అన్నారు. తిలక్ నగర్‌లో గంజాయి, మత్తు పదార్థాలపై అవగాహన సదస్సును నిర్వహించారు. యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని, సన్మార్గంలో నడిచి ఉన్నత లక్ష్యాలను ఎంచుకొని వాటిని సాధించాలన్నారు. పట్టణ సీఐ బన్సీలాల్, ఎస్సై మహేందర్ పాల్గొన్నారు.

రాష్ట్ర ఆర్థికాభివృద్ధికి వ్యవసాయ రంగం కీలకం


సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ కుమార్ దీపక్

మంచిర్యాల కలెక్టరేట్, జూలై 18: రాష్ట్ర ఆర్థికావృద్ధికి వ్యవసాయ రంగం కీలకమని, రైతు సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తుందని కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. రైతు రుణమాఫీ అమలులో భాగంగా గురువారం కలెక్టరేట్‌లో యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రీజనల్ మేనేజర్ అపర్ణరెడ్డి ,లీడ్ డిస్ట్రిక్ మేనేజర్ తిరుపతి, జిల్లా వ్యవసాయాధికారి సురేఖలతో కలిసి బ్యాంకు అధికారులతో సమావేశం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ రైతు సంక్షేమానికి ప్రభుత్వం రుణమాఫీ అమలుచేస్తుందని, జిల్లాలోని అర్హత గల రైతులకు లబ్ధిచేకూరేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. డిసెంబరు 12, 2018 అనంతరం మంజూరైన, రెన్యువల్ అయిన రుణాలకు, డిసెంబరు 9, 2023 నాటికి బకాయి ఉన్న పంట రుణాలకు వర్తిస్తుందని తెలిపారు. అసలైన లబ్ధిదారులకు పథక ఫలాలు అందేలా కృషి చేయాలని తెలిపారు.

చదువుతోనే సమాజంలో గుర్తింపు


విద్యార్థులతో మాట్లాడుతున్న కలెక్టర్

ఏసీసీ, జూలై 18: చదువుతోనే సమాజంలో మంచి గుర్తింపు వస్తుందని కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం జడ్పీ బాలుర ఉన్నత పాఠశాలను సందర్శించారు. విద్యార్థుల సామర్థ్యాన్ని పరీక్షించారు. కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఏర్పర్చుకుని పట్టుదలతో కష్టపడి చదవాలన్నారు. విద్యార్థులు ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకుని ఉన్నత స్థానాలకు ఎదగాలని సూచించారు. 6వ తరగతిలో ప్రవేశం పొందిన విద్యార్థులు ఆంగ్ల మాధ్యమంపై పట్టు సాధించాలన్నారు. పది ఫలితాల్లో మెరుగైన ఫలితాలు సాధించేలా కృషి చేయాలన్నారు.

పోడు భూములకు పట్టాలు ఇవ్వాలి


మాట్లాడుతున్న బీజేపీ నాయకులు

చెన్నూరు, జూలై 18: నియోజకవర్గంలోని పలు మండలాల్లో ఉన్న పోడు భూములకు రాష్ట్ర ప్రభుత్వం పట్టాలు ఇవ్వాలని బీజేపీ నాయకులు డిమాండ్ చేశారు. గురువారం ప్రెస్‌క్లబ్‌లో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ చెన్నూరు, కోటపల్లి, భీమారం తదితర మండలాల్లో 50 ఏండ్లుగా పోడు సాగు చేస్తున్న రైతులకు పట్టాలు ఇవ్వాలని కోరారు. కాంగ్రెస్ నాయకులకు ఏమి తెలి యకుండ పార్టీ జిల్లా అధ్యక్షుడిపై విమర్శలు చేస్తున్నారని వారు ఆరోపించారు. పోడు భూములకు పట్టాలు ఇవ్వాలని జిల్లా అధ్యక్షుడు డిమాండ్ చేస్తే వారు వక్రీకరించారన్నారు. పత్తి పంట సాగు చేసుకుంటుంటే అటవీ శాఖ అధికారులు గడ్డి మందు స్ప్రే చేసి ధ్వంసం చేయడం ఎంత వరకు సమంజసమన్నారు.

రైల్వే ఫుట్ ఓవర్ బ్రిడ్జి ఏర్పాటు చేయాలి

ఏసీసీ, జూలై 18: మంచిర్యాల పట్టణంలోని హమాలీవాడ టూ టౌన్‌కు వర్షాకాలంలో పాదాచారులు నడిచి వెళ్లేందుకు ఫుట్ ఓవర్ బ్రిడ్జిని ఏర్పాటు చేయాలని బీజేపీ శక్తి కేంద్రం ఇన్‌చార్జీ తరుణ్‌సింగ్ కోరారు. గురువారం మున్సిపల్ కార్యాలయంలో చైర్మన్ ఉప్పలయ్యకు టూటౌన్ ప్రజలతో కలిసి వినతిపత్రం అందజేశారు. వర్షాకాలంలో రైల్వే అండర్ బ్రిడ్జి మధ్యలో నీరు నిలిచి కాలినడకన వెళ్లేవారు ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. హమాలీవాడ సమీపంలో రైల్వేట్రాక్‌పై ఫుట్ ఓవర్ బ్రిడ్జి ఏర్పాటు చేయాలని కోరారు. సత్యనారాయణ, వెంకటేష్, భాస్కర్, సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

జాగ్రత్తలతోనే విద్యుత్ ప్రమాదాల నివారణ

బెల్లంపల్లి, జూలై 18: రైతులు, ప్రజలు విద్యుత్ వినియోగించే క్రమంలో జాగ్రత్తలు పాటిస్తే ప్రమాదాలను నివారించవచ్చని ఎస్ఈ శ్రావణ్‌కుమార్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. వ్యవసాయ పంపు సెట్లు, కరెంటు మోటార్లు వినియోగించేటప్పుడు జాగ్రత్తగా ఉండాలని, తడి చేతులతో ఆన్ ఆఫ్ చేయవద్దని సూచించారు. ఎర్తింగ్ ఏర్పాటు చేసుకోవాలన్నారు. పశువుల యజమానులు పశువులను విద్యుత్ స్తంభాలు, ట్రాన్స్‌ఫార్మర్‌ల వద్దకు వెళ్లకుండా చూడాలన్నారు. డాబాలపై బట్టలు ఆరే సమయంలో సర్వీసు, విద్యుత్ వైర్లకు తగలకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఐఎస్ఐ మార్కు కంపెనీకి సంబంధించిన ఎలక్ట్రిక్ వైర్లను ఉపయోగించాలని తెలిపారు. ఏమైనా విద్యుత్ సమస్యలు ఉంటే విద్యుత్ అధికారులకు సమాచారం అందించాలన్నారు.

మాట తప్పం.. మడమ తిప్పం

● డీసీసీ అధ్యక్షుడు విశ్వప్రసాద్‌రావు


ఆసిఫాబాద్‌లో సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న కాంగ్రెస్‌నాయకులు

ఆసిఫాబాద్‌రూరల్, జూలై 18: కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన మాట తప్పదని మడమతిప్పేది లేదని జిల్లాకాంగ్రెస్‌కమిటీ అధ్యక్షుడు విశ్వప్రసాద్ రావు అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామి మేరకు రుణమాఫీ అమలు చేయగా పార్టీ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని రైతువేదిక ఎదుట టపాసులు కాల్చి సీఎం రేవంత్‌రెడ్డి, ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తాము ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు రుణమాఫీ అమలు చేశామన్నారు. రెండు మూడు విడతల్లో పూర్తిస్థాయిలో రుణమాఫీ అవుతుందన్నారు. దీనిలో ఎలాంటి అపోహలు అవసరం లేదన్నారు. రుణమాఫీకి పట్టా పాసుబుక్‌ను మాత్రమే ప్రాతిపదికగా తీసుకున్నామన్నారు. కాంగ్రెస్ ఎప్పుడు కూడా రైతుల పక్షపాతిగా ఉంటుందన్నారు. కార్యక్రమంలోనాయకులు మల్లేష్, చరణ్, శ్యాం పాల్గొన్నారు.

కేజీబీవీలో సమస్యల పరిష్కారానికి కృషి: ఎమ్మెల్యే


విద్యార్థులతో కలిసి భోజనం చేస్తున్న ఎమ్మెల్యే హరీష్‌బాబు

చింతలమానేపల్లి, జూలై 18: మండల కేంద్రంలోని కేజీబీవీ పాఠశాలలో సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే పాల్వాయి హరీష్‌బాబు అన్నారు. గురువారం మండల కేంద్రంలోని కేజీబీవీ పాఠశాలలో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలపై అధ్యయనం చేయడానికి పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులు, అధ్యాపకబృందం అనేక సమస్యలు ఆయన దృష్టితీసుకురావడంతో వెంటనే పరిష్కరిస్తామన్నారు. అనంతరం విద్యార్థులతో కలిసి మధ్యాహ్నభోజనం చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాకాలం సందర్భంగా వ్యాధులు చుట్టుముట్టే ప్రమాదం ఉందని వాటినుంచి రక్షించుకోవాలన్నారు. అనంతరం కర్జవెల్లిలోని ఓంకారఆశ్రమంను సందర్శించారు. ఆశ్రమ అభివృద్ధికి కృషిచేస్తానని అన్నారు. కార్యక్ర మంలో ఎంపీడీవో ప్రసాద్, ఎస్‌వో శ్రీదేవి, బీజేపీ నాయకులు శ్రీశైలం, తిరుప తిగౌడ్, రంగన్న, బక్కుబాయి, మల్లయ్య, మనోహర్‌గౌడ్,కొప్పులశంకర్, తదితరులు పాల్గొన్నారు.

అక్రమాలకు పాల్పడుతున్న వ్యక్తిపై చర్యలు తీసుకోవాలి

లింగాపూర్, జూలై 18: మండల కేంద్రంలోని టీజీ బ్యాంకులో బ్యాంకులో పనిచేస్తున్న ఆర్క జ్యోతిరాం బ్యాంకు అధికారుల పేరు చెప్పి అమాయక ఆదివాసీ రైతుల వద్ద రైతు పంట రుణాలు ఒక్క రోజులో ఇపిస్తానని రైతుల నుంచి రెండు నుంచి మూడు వేల రూపాయలు వసూలు చేస్తున్నాడన్నారు. అతనిపై చర్యలు తీసుకోవాలని ఆదివాసీ సంఘం నాయకులు గురువారం బ్యాంకు మేనేజర్‌కు ఫిర్యాదు చేశారు. కార్యక్రమంలో సంఘం నాయకులు కుర్సంగా ఈశ్వర్, తిరుపతి ఇస్రు, భీంరావు ఉన్నారు.

రుణమాఫీపై రైతుల సంబరాలు


వాంకిడి రైతువేదికలో తిలకిస్తున్న నాయకులు, రైతులు

వాంకిడి/కెరమెరి/లింగాపూర్/బెజ్జూరు/చింతలమానే పల్లి,/పెంచికలపేట/దహెగాం/కౌటాల/సిర్పూర్(టి)/జైనూర్, జూలై 18: మండలకేంద్రాల్లోని రైతువేదికల్లో కాంగ్రెస్‌పార్టీ ఆధ్వర్యంలో రైతులు సంబరాలు జరుపుకున్నారు. అనంతరం సీఎం రేవంత్‌రెడ్డి ప్రారంభించిన రుణమాఫీ కార్యక్రమాన్ని వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రైతులు తిలకించారు. అనంతరం సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. అంతకుముందు భాజాభజంత్రీలతో మండలకేంద్రాల నుంచి రైతువేదికల వరకు ర్యాలీ నిర్వహించారు. వాంకిడిలో జరిగిన కార్యక్రమంలో ప్రశాంత్, దాదాజీ, సుదాకర్, మంగాజీ, జయరాం, తదితరులు, కెరమెరిలో నాయకులు మునీర్ అహ్మద్, లక్ష్మణ్‌రావు, కుసుమ్‌రావు, శంకర్‌నాయక్, మోతీరాం, బాపురావు, జగన్నాథ్‌రావు, సుదర్శన్, లింగాపూర్‌లో ఎంపీడీవో రాజేశ్వర్, ఏఈవోలు ఖలీల్, శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు లోకేందర్, రైతులు తదితరులు పాల్గొన్నారు. బెజ్జూరులో జరిగిన సంబరాల్లో ఎమ్మెల్సీ దండెవిఠల్ పాల్గొన్నారు. కార్యక్రమంలో ఏవో రాజులనాయుడు, ఈవోలు రవితేజ, మారుతి, మీనా, శ్రీధర్, చింతలమానేపల్లి మండలంలో ఎమ్మెల్యే హరీష్‌బాబు వీడియో కాన్ఫరెన్స్‌ను ప్రారంభించారు. కార్యక్రమంలో ఏవో రామకృష్ణ, ఎంపీడీవో ప్రసాద్, పెంచికలపేటలో నాయకులు బండన్న, చంద్ర మౌళి, లచ్చన్న, కృష్ణ, శంకర్‌గౌడ్, రాంచందర్, దహెగాంలో జరిగిన కార్యక్రమంలో నాయకులు వెంకటేష్, సంతోష్, కృష్ణ, లింగమూర్తి, శంకర్, లచ్చన్న, ఏఈవోలు ఆనంద్, వంశీకృష్ణ, జ్ఞానేశ్వర్, లక్ష్మి, సుస్మిత, సిర్పూర్(టి)లో కాంగ్రెస్ నాయకులు, రైతులు, జైనూర్‌లో కాంగ్రెస్ పార్టీ నాయకురాలు ఆత్రం సుగుణక్క, మండల పార్టీ అధ్యక్షుడు అబ్దుల్ ముకీద్, పంద్ర షేకు, సుద్దాల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.


జైనూర్‌లో సంబరాలు చేసుకుంటున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు


బెజ్జూరులో సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న ఎమ్మెల్సీ దండె విఠల్


చింతలమానేపల్లిలో సీఎం వీసీని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే హరీష్‌బాబు

కోతుల దాడిలో చిన్నారికి గాయాలు

బెజ్జూరు, జూలై 18: మండలంలోని గోల్కొండ కాలనీకి చెందిన మూడేళ్లచిన్నారి పెద్దల నిత్యశ్రీపై కోతులు దాడి చేసి గాయపరిచాయి. నిత్యశ్రీ అంగన్‌వాడీకేంద్రానికి వెళ్లి ఇంటికివస్తున్న క్రమంలో కోతులు దాడిచేశాయి. స్థానికులు గమనించి కోతులనుతరమడంతో పెనుప్రమాదం తప్పంది. గాయపడ్డ చిన్నారిని చికిత్సనిమితం ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించారు.

మొబైల్ ఫోన్ అప్పగింత

కౌటాల, జూలై 18: మండలంలోని కన్నెపల్లి గ్రామానికి చెందిన మోర్లె పోశన్న మొబైల్ ఫోన్ పోగొట్టుకున్నాడు. పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదుచేయగా ఎస్సై మధుకర్ సీఈఐఆర్ టెక్నాలజీతో ఫోన్‌నురికవరీచేసి గురువారం బాధితుడి అందించారు.

ఆశావర్కర్‌పై గ్రామస్థుల ఫిర్యాదు

లింగాపూర్, జూలై 18; మండలంలోని జాముల్‌ధర గ్రామపంచాయతీ పరిధిలోగల నాగుగూడా గ్రామానికి చెందిన ఆర్కశకుంతల అంగన్‌వాడీ కార్యకర్తగా, ఆశావర్కర్‌గా రెండు ప్రభుత్వ ఉద్యోగాలు చేస్తోందని గ్రామస్థులు గురువారం తహసీల్దార్ రాజేంద్ర ప్రసాద్‌వర్మకు ఫిర్యాదు చేశారు. చాలాసార్లు శాఖాపరమైనా అధికారులకు విన్నవించామన్నారు.

మహిళా సంఘాలు బలోపేతం కావాలి

లింగాపూర్, జూలై 18: మహిళా సంఘాలు ఆర్థికంగా బలోపేతం కావాలని ఐకేపీ ఏపీఎం దేవానందం అన్నారు. మహిళలు మహిళాశక్తి కేంద్రాలు, డెయిరీ ఫారంలు, కోళ్ల పెంపకాలు, స్వయంఉపాధి పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు.

ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య

సిర్పూర్(యు), జూలై18: ప్రభుత్వపాఠశాలలోనే నాణ్యమైనవిద్య అందుతుందని ఎంపీవో ప్రభుదయ అన్నారు. గురువారం మండల కేంద్రంలో విద్యార్థులు, అంగన్‌వాడీ అధికారులు అధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు.

పీఆర్సీని వెంటనే ప్రకటించాలి: పీఆర్టీయూటీఎస్


కాగజ్‌నగర్: పీఆర్టీయూ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొన్న సభ్యులు

కాగజ్‌నగర్, జూలై 18: 2024సంవత్సరపు పీఆర్సీని వెంటనే ప్రకటించాలని పీఆర్టీయూ జిల్లా అధ్యక్షుడు ఏటుకూరి శ్రీనివాస్‌రావు డిమాండ్ చేశారు. గురువారం కాగజ్‌నగర్‌లోని బాలికలపాఠశాలలో పీఆర్టీయూ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెండింగ్‌లో ఉన్న డీఏను వెంటనే విడుదల చేయాలన్నారు. కార్యక్రమంలో పీఆర్టీయూ మండల అధ్యక్ష, కార్యదర్శులు ఎనగంటి భిక్షపతి, పత్తిపాక శ్రావణ్‌కుమార్, హన్మంతు, బైరి వరలక్ష్మి, దేవాజీ, రమేష్, శశికాంత్, నరులే ప్రకాష్, సంపత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

రెబ్బెన: రెబ్బెనలో గురువారం పీఆర్టీయూటీఎస్ సభ్యత్వ నమోదు కార్యక్రమం రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎస్ అనిల్‌కుమార్, బి సదానందం మాట్లాడుతూ గతనెలలో బదిలీ ప్రక్రియ చేపట్టినప్పటికీ ఇంతవరకు రిలీవింగ్ ఇవ్వటం లేదన్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి బదిలీ అయిన వారిని వెంటనే రిలీవ్ చేయాలన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు టి ప్రవీణ్, కార్యదర్శి వెంకటేష్, గురుపాదం, ప్రవీణ్, విజయ్, రవి, రజిత, రోజారమణి పాల్గొన్నారు.

పెంచికలపేట: మండల కేంద్రంలోని జడ్పీ ఎస్ఎస్ పాఠశాలలో గురువారం పీఆర్టీయూ టీఎస్ సభ్యత్వ నమోదు చేపట్టారు. కార్యక్రమంలో సంఘం నాయకులు యాదగిరి, విజయ నిర్మల, గంగాభవాని, శ్రీనివాస్, జాఫర్, సాహెబ్, ఆత్మారాం తదితరులు పాల్గొన్నారు.

కెరమెరి: మండలకేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో గురువారం పీఆర్టీయూటీఎస్ సభ్యత్వ నమోదుచేపట్టారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు భరత్, శివప్రసాద్, ప్రవీణ్‌కుమార్, విష్ణువర్ధన్‌గౌడ్, రవితేజ, స్వరూప పాల్గొన్నారు.

జైనూర్: మండలంలోని పాఠశాలల్లో పీఆర్టీయూ సభ్యత్వనమోదు చురుకుగా జరుగుతోంది. ఈమేరకు గురువారం మండలంలోని పవర్‌గూడలో ఉపాధ్యాయులు ఆ శాఖలో సభ్యత్వం నమోదు చేసుకున్నారు. ప్రధాన కార్యదర్శి ఆత్రం దత్తు, సంఘం మాజీ అధ్యక్షుడు ఎనుగుల భూమన్న తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలి

కెరమెరి, జూలై 18: ఆశ్రమ విద్యార్థుల ఆరోగ్యంపై ప్రత్యేకదృష్టి సారించాలని డీడీ రమాదేవి అన్నారు. గురువారం ఆమె హట్టి, అనార్‌పల్లి ఆశ్రమ ఉన్నతపాఠశాలలను తనిఖీ చేశారు. వర్షాకాలంలో విద్యార్థుల ఆరోగ్యంపై దృష్టిసారించాలన్నారు.మెనూప్రకారం భోజనం అందించాలన్నారు.

పోస్టర్ల విడుదల

జైనూర్, జూలై18: ఆదివాసీ హక్కుల కోసం పోరాడిన యువనేత సిడాం శంభు వర్ధంతి పోస్టర్లను గురువారం ఆదివాసులు విడుదల చేశారు. కార్యక్రమంలో మాజీ గ్రంథాలయ చైర్మన్ కనక యాదవ్‌రావ్, మాజీ ఎంపీపీ పంద్ర జైవంత్‌రావ్, కుంర వినాయక్ పాల్గొన్నారు.

అన్నాబావు సాఠె సేవలు మరువలేనివి

జైనూర్, జూలై 18: అన్నాబావు సాఠె అణగారిన కులాలకు చేసిన సేవలు మరువలేనివని మాంగ్ సమాజ్ జిల్లాఅధ్యక్షుడు పుల్లారె విజయ్‌కుమార్, జిల్లా గౌరవ అధ్యక్షుడు మవాలెదత్త అన్నారు. కార్మికులను ఏకతాటిపై తెచ్చి వారిహక్కుల కోసం పోరాడిన అన్నాభావును మాంగ్ సమాజం ఎన్నటికి మరచి పోదన్నారు.

అనారోగ్యంతో గిరిజనుడు మృతి

జైనూర్, జూలై 18: మండలంలోని గౌరి పంచాయతీలో గల లేండిగూడకు చెందిన సిడాం బాపూరావ్(55) గురువారం అనారోగ్యంతో మృతిచెందినట్లు మృతుడి తమ్ముడు సిడాం రాజు తెలిపారు. బాపూరావ్ కొద్ది రోజుల నుంచి అనారోగ్యానికి గురి కావడంతో ఆదిలాబాద్‌లోని రిమ్స్‌కి తరలించామన్నారు. వైద్యం పొందుతున్న క్రమంలో మరణించాడని ఆయన తెలిపారు.

అమ్మ మాట అంగన్‌వాడీ బాటపై ర్యాలీ

జైనూర్, జూలై 18: మండలకేంద్రంలోని ప్రధాన రోడ్డుపై ప్రభుత్వం అమలు చేస్తున్న అమ్మమాట అంగన్‌వాడి బాటపై అంగన్‌వాడీటీచర్లు చిన్నారులతో కలిసి గురువారం ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మ మాట అంగన్‌వాడి బాట ప్రాముఖ్యతను సీడీపీవో ఇందిర గ్రామస్థులకు వివరించారు.

గోలేటిలో సాముహిక అక్షరాభ్యాసం


రెబ్బెన, జూలై 18: మండలంలోని గోలేటిలో గురువారం ఐసీడీఎస్ ఆధ్వర్యంలో పిల్లలకు సాముహిక అక్షరాభ్యాసం నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్వాడీ టీచర్లు పిల్లలకు కొత్తపలకలు, బలపాలు అందించారు. కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు సంధ్యారాణి, సుశీల, స్వర్ణలత, మంజుల, భాగ్య, మల్లేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

విధుల్లో నిర్లక్షం వహిస్తే చర్యలు

సిర్పూర్(యు), జూలై 18: ఉపాధ్యాయులు విధులు పట్ల నిర్లక్ష్యం వహిస్తే శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని ఎంఈవో కుడ్మేత సుధాకర్ అన్నారు. గురువారం మండలకేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో సిర్పూర్(యు), లింగాపూర్ రెండు మండలాల ఉపాధ్యాయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయులు సమయపాలన పాటించాలని, విద్యార్థులకు మెనూ ప్రకారం పౌష్టికారం అందించడానికి చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు కోత్తూరి ఆంద్రయ్య, గెడం జగ్జీవన్, గెడం నాగోరావు పాల్గొన్నారు.

విద్యార్థినులకు అవగాహన

జైనూర్, జూలై18: మండలంలోని బుసిమెట్ట బాలిక రెసిడెన్షియల్ కాలేజీలో గురువారం విద్యార్థినులకు సైబర్‌నేరాలు, రోడ్డు ప్రమాదాలు, ట్రాఫిక్ నియమాలు తదితరాలపై పోలీసుకళా బృందసభ్యులు అవగాహన కల్పించారు. ఈసందర్భంగా ఏఎస్ఐ ఉమేష్ మాట్లాడుతూ సైబర్ నేరగాళ్ల అమాయక మాటల పట్ల ఆకర్షితులు కావద్దన్నారు. ఏదైనా ప్రమాదం అనిపిస్తే వెంటనే 100ని సంప్రదించాలని నిమిషాల్లోనే పోలీసులు మీ వద్దకు చేరుకుంటారన్నారు.







దండేపల్లిలో ర్యాలీలో పాల్గొన్న ఎమ్మెల్యే ప్రేంసాగర్‌రావు, కలెక్టర్ కుమార్‌దీపక్

'రుణమాఫీ'పై సంబరాలు

- రైతుల ఖాతాల్లో నగదు జమ
- మొదటి విడుతలో 28 వేల మందికి లబ్ధి
- నెలాఖరున రెండో విడుతకు సన్నాహాల

మంచిర్యాల, జూలై 18 (ఆంధ్రజ్యోతి): రెండు లక్షల లోపు బ్యాంకు రుణాలున్న రైతులకు ఏక మొత్తంలో మాఫీ చేస్తామన్న తెలంగాణ ప్రభుత్వం తన మాటను నిలబెట్టుకుంది. అనుకున్న దానికంటే ముందే మొదటి విడుత రుణమాఫీ నగదును గురువారం రైతుల ఖాతాల్లో జమ చేసింది. ఎన్నికల హామీలో భాగంగా కాంగ్రెస్ పార్టీ రైతులకు రూ.2 లక్షల లోపు రుణాలు మాఫీ చేస్తామని ప్రకటించిన విషయం తెలిసిందే.

● జిల్లాలో 28వేల పైచిలుకు రైతులకు లబ్ధి

ప్రభుత్వ నిర్ణయం మేరకు రుణమాఫీ పథకానికి జిల్లాలో 94వేల పై చిలుకు మంది రైతులు అర్హత ఉన్నట్లు బ్యాంకర్ల సమాచారం మేరకు ప్రభుత్వం గుర్తించింది. జిల్లా వ్యాప్తంగా లక్షా 57వేల మంది రైతులు ఉండగా వివిధ రకాల పంటలు 3.42 లక్షల ఎకరాల్లో సాగవుతున్నాయి. జిల్లాలో ఉన్న రైతుల్లో 25వేల వరకు కౌలు రైతులు కూడా ఉన్నారు. ఐదెకరాల పైబడి ఉన్న రైతులకు మాత్రమే బ్యాంకర్లు రూ.2 లక్షల వరకు రుణం మంజూరు చేస్తున్నారు. గత వానాకాలం సీజన్ నుంచి రూ.2 లక్షల వరకు పంట రుణం తీసుకున్న వారిలో 94వేల మంది వరకు ఉన్న ట్లు బ్యాంకర్లు ప్రాథమికంగా గుర్తించారు. ప్రభుత్వం ప్రకటించిన మేరకు వీరందరికీ రుణమాఫీ చేయాలంటే రూ.804.22 కోట్ల వరకు అవసరం ఉంటుందని అంచనా. జిల్లాలో యేటా వానాకాలం, యాసంగి పంట రుణాల కింద రూ.1600 కోట్ల వరకు బ్యాంకులు ఇస్తున్నాయి. ఇదిలా ఉండగా ప్రభుత్వ నిర్ణయం మేరకు మొదటి విడుత రుణమాఫీ చేసేం దుకు జిల్లా వ్యాప్తంగా మొత్తం 28,926 మంది రైతులను గుర్తించారు. వీరందరికి గరిష్ఠంగా రూ.లక్ష వరకు రైతుల బ్యాంకు రుణ ఖాతాల్లో నగదును జమ చేశారు.

ఇందులో భాగంగా 2018 డిసెంబరు 12 నుంచి 2023 డిసెంబరు 9వ తేదీ మధ్య కాలంలో తీసుకున్న రుణాల మాఫీకి రేవంత్ సర్కారు కట్టుబడింది. ఆగస్టు 15వ తేదీలోపు ఏకకాలంలో రుణమాఫీ చేస్తామన్న ఇప్పటికే ప్రకటించగా, ఆ దిశగా మొదటి అడుగు వేసింది. సర్కారు చొరవతో రైతుల కళ్లల్లో ఆనందం వెల్లివిరిసింది.

● అంబరాన్నంటిన సంబరాలు....

కాంగ్రెస్ పార్టీ ఎన్నికల హామీలో భాగంగా రైతులకు ఇచ్చిన మాట ప్రకారం రుణమాఫీ నగదు జమ చేయడంతో జిల్లా వ్యాప్తంగా సంబరాలు అంబరాన్నంటాయి. జిల్లాలోని వివిధ మండలాల్లోగల రైతు వేదికల్లో సీఎం రేవంత్‌రెడ్డి వర్చువల్‌గా రుణమాఫీని వీక్షించే ఏర్పాట్లు చేశారు. ముఖ్యమంత్రి రుణమాఫీ నగదు జమను ప్రారంభించగానే రైతుల్లో ఆనందం వెల్లివిరిసింది. కాంగ్రెస్ నాయకులతో కలిసి టపాసులు పేల్చుతూ సంబరాల్లో మునిగి తేలారు. జిల్లాలోని మంచిర్యాల, చెన్నూరు, బెల్లంపల్లి నియోజకవర్గాల ఎమ్మెల్యేలు కొక్కిరాల ప్రేంసాగర్‌రావు, గడ్డం వివేకానంద, గడ్డం వినోద్‌ల సమక్షంలో సీఎం ఫ్లెక్సీలకు క్షీరాభిషేకం చేశారు.

జిల్లాలోని వివిధ మండలాల వారీగా లబ్ధిదారులు

మండలం	రైతుల సంఖ్య
బెల్లంపల్లి	852
భీమారం	1076
భీమిని	810
చెన్నూరు	2514
దండేపల్లి	3353
హాజీపూర్	1735
జైపూర్	1937
జన్నారం	4273
కన్నెపల్లి	1321
కాసిపేట	1031
కోటపల్లి	2045
లక్సెట్టిపేట	2587
మంచిర్యాల	109
మందమర్రి	1091
నస్పూర్	152
నెన్నెల	1669
తాండూరు	1216
వేమనపల్లి	1155

రుణ విముక్తి అయింది...

- గడ్డం పెంటాగౌడ్, నెన్నెల

కాంగ్రెస్ ప్రభుత్వం పంట రుణమాఫీ చేయడంతో పాత అప్పు తీరిపోయింది. నాకు రెండెకరాల పొలం ఉంది. రూ.52వేల రుణం తీసుకున్నా. వడ్డీతో కలుపుకొని రూ.57 వేలు మాఫీ అయింది. పంటలు సరిగ్గా పండగా తీసుకున్న రుణం చెల్లించడం కష్టంగా ఉండేది. పంట పెట్టుబడి కోసం ప్రైవేటు అప్పులు చేయాల్సి వచ్చేది. రైతుల కష్టం తెలుసుకున్న సీఎం రేవంత్‌రెడ్డి రుణం మాఫీ చేస్తుండటంతో నా లాంటి రైతులకు అప్పుల బాధ ఉండదు. రుణం మాఫీ చేయడంతో చాలా సంతోషంగా ఉంది.

చాలా సంతోషంగా ఉంది...

- తాళ్లపల్లి భీమయ్య, నంనూరు రైతు



కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం రైతులకు రుణమాఫీ చేయడం చాలా సంతోషాన్ని కలిగించింది. రెండెకరాలకు సంబంధించి బ్యాంకులో నాకు ఉన్న రుణం రూ.59 వేలు తీరిపోయింది. వానాకాలం పెట్టుబడుల సమయానికి రుణమాఫీ కావడంతో మళ్లీ రుణం తీసుకునేందుకు అవకాశం దొరికింది. ఆరుగాలం శ్రమించి దేశానికి అన్నం పెట్టే రైతన్న కష్టాలను గుర్తించిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి రుణపడి ఉంటాను.

నిరుపయోగంగా ఆక్సిజన్ ప్లాంట్

- కరోనా సమయంలో ఏర్పాటు
- సాంకేతిక సమస్యతో మూలనపడిన ప్లాంట్



నిరుపయోగంగా మారిన ఆక్సిజన్ ప్లాంట్

కరోనా సమయం.. ఎంతో మంది వైరస్ బారిన పడి ఊపిరాడక ఉక్కిరిబిక్కిరి అయ్యారు. వెంటిలేటర్‌పై చికిత్స అందించేందుకు ఆక్సిజన్ అత్యవసరమైంది... దేశ వ్యాప్తంగా ఆక్సిజన్ కొరత ఏర్పడింది... ఆక్సిజన్ సిలిండర్లను ఇతర ప్రాంతాల నుంచి తరలించేందుకు రవాణా వ్యవస్థ కూడా స్తంభించింది... ఈ నేపథ్యంలో జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో ఆక్సిజన్ ప్లాంట్ ఏర్పాటుచేశారు... ప్రారంభించిన నెల రోజులకే ప్లాంట్ మూలనపడింది. ప్రస్తుతం అవసరమైన ఆక్సిజన్ ప్రైవేట్ ప్లాంట్‌ను కొనుగోలు చేస్తున్నారు.

మంచిర్యాల అర్బన్, జూలై 18: మంచిర్యాల జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి (జీజీహెచ్)లో ఏర్పాటు చేసిన ఆక్సిజన్ ప్లాంట్ నిరుపయోగంగా మారింది. కరోనా మహమ్మారి సమయంలో దేశ వ్యాప్తంగా ఉన్న ఆసుపత్రుల్లో వెంటిలేటర్‌పై చికిత్స పొందుతున్న రోగులకు ఆక్సీజన్ అందడం కష్టమైన తరుణంలో అన్ని జీజీహెచ్ సెంటర్లలో ఆక్సిజన్ ప్లాంట్లను ఏర్పాటు చేశారు. అందులో భాగంగానే స్థానిక జీజీహెచ్‌లో 2021 నవంబర్‌లో పీఎం కేర్ నిధులు సుమారు రూ.25లక్షలతో 500 ఎల్‌పీఎం (లీటర్ పర్ మినెట్) సామర్థ్యం గల ఆక్సీజన్ ప్లాంటును ఏర్పాటు చేశారు. ప్లాంటు ఏర్పాటైన ప్రారంభంలో నెల రోజులపాటు బాగానే నడిపించినప్పటికీ ఆ తర్వాత మిషనరీలో సాంకేతిక లోపం తలెత్తింది. ఈ సాంకేతిక లోపాన్ని సరిచేయకపోవడంతోపాటు అందులో ఆక్సీజన్ ఉత్పత్తిని నిలిపివేశారు. దీంతో ప్లాంటును ప్రారంభించి మూన్నాళ్లు కాకమందే మూలన పడ్డట్లయింది. లక్షలాది రూపాయలను వెచ్చించిన ఏర్పాటు చేసిన ప్లాంటు నిర్వహణను అధికారులు పట్టించుకోవడం లేదు.

● బయట నుంచి తెప్పిస్తున్న సిలిండర్లు :

ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వారికి అవసరమయ్యే ఆక్సీజన్‌ను జీజీహెచ్ ఆవరణలో ఏర్పాటు చేసిన ప్లాంటులోనే ఉత్పత్తి చేయాలని సంకల్పించినప్పటికి అది నిరుపయోగంగా మారింది. దీంతో బయట నుంచి ఆక్సీజన్ సిలిండర్లను తెప్పిస్తున్నారు. రోజు అవసరాన్ని బట్టి మందమర్రి మండలం పులిమడుగులోని ఓ ప్రైవేటు ఆక్సీజన్ తయారీ ప్లాంటు నుంచి సిలిండర్లను ఆసుపత్రికి చేరుస్తున్నారు.

ఆక్సీజన్‌లో స్వచ్ఛత ఉండటం లేదు

- హరిశ్చంద్రారెడ్డి, జీజీహెచ్ సూపరింటెండెంట్

కరోనా సమయంలో వెంటిలేటర్‌పై చికిత్స పొందే రోగుల సంఖ్యను దృష్టిలో పెట్టుకొని ఆక్సిజన్ ప్లాంటును ఏర్పాటు చేశారు. మొదట్లో బాగానే నడిచినప్పటికి సాంకేతిక సమస్య తలెత్తడంతో మూత పడింది. ఆ ప్లాంటులో ఉత్పత్తి అయ్యే ఆక్సీజన్‌లో స్వచ్ఛత ఉండటం లేదు. విద్యుత్ బిల్లుల మోత కూడా చాలా ఎక్కువగా ఉంది. ప్లాంటులో తలెత్తిన సమస్యను ఉన్నతాధికారులకు విన్నవించడం జరిగింది. ప్లాంటు సంబంధిత టెక్నీషియన్లు మరమ్మతుల కోసం అయ్యే ఖర్చును తెలియజేయగా ఆ కోటేషన్‌ను కలెక్టర్‌కు నివేదించాం. ప్లాంటుకు పూర్తి స్థాయిలో మరమ్మతులు చేయించి త్వరలోనే వినియోగంలోకి తీసుకువస్తాం.

సర్టిఫికెట్ వెరిఫికేషన్‌కు హాజరు కావాలి

ఏసీసీ, జూలై 18: జిల్లాలోని కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయాల్లో కాంట్రాక్టు టీచర్ పోస్టుల భర్తీకి నిర్వహించిన రాత పరీక్షలో అర్హత సాధించిన అభ్యర్థులు ఈ నెల 20న నిర్వహించే సర్టిఫికెట్ వెరిఫికేషన్‌కు హాజరు కావాలని డీఈవో యాదయ్య గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. పట్టణంలోని జెడ్పీ బాలుర పాఠశాల ఆవరణలో ఉన్న జిల్లా సైన్స్ కేంద్రంలో సీఆర్‌టీ ఇంగ్లీష్ 1, పీజీసీఆర్‌టీ మ్యాథమాటిక్స్ 1, పీజీసీఆర్‌టీ నర్సింగ్ 8 ఖాళీలకు సంబంధించి అర్హత సాధించిన హాల్‌టికెట్ నంబర్లు డీఈవో కార్యాలయం నోటీసు బోర్డులో ప్రదర్శించామన్నారు.

ఐటీఐ దరఖాస్తు గడువు ఈనెల 21వరకు పెంపు

శ్రీరాంపూర్, జూలై 18 : ఐటీఐలో ప్రవేశాల గడువు ఈనెల 21వ తేదీ వరకు పెంచుతూ ఎంప్లాయిమెంట్ అండ్ ట్రైనింగ్ కమిషనర్ ఉత్తర్వులు జారీ చేసినట్లు ప్రిన్సిపాల్ చందర్ ఒక ప్రకటనలో తెలిపారు. కంప్యూటర్ ఆపరేటర్ అండ్ ప్రోగ్రామింగ్ అసిస్టెంట్(కోపా), ఎలక్ట్రీషియన్, మెకానికల్ డీజిల్, ఫిట్టర్, డ్రాఫ్ట్‌మెన్ సివిల్ ఉన్నాయన్నారు. పదో తరగతి పాసైన విద్యార్థులు www.iti.telangana.gov.in అనే వెబ్ సైట్‌లో వెరిఫికేషన్ ఫీజు రూ.100 చెల్లించి దరఖాస్తు సమర్పించాలన్నారు. ఫోన్ నెంబర్, ఈ-మెయిల్ ఐడీని ఉండాలని, ఐటీఐ పూర్తయ్యే వరకు సదరు ఫోన్ నెంబర్, మెయిల్ ఐడీని మార్చకూడదని ఆయన కోరారు. మొదటి విడతలో సీట్లు పొందని అభ్యర్థులు సైతం దరఖాస్తు చేసుకొని వెబ్‌ఆప్షన్లు ఎంచుకోవాలన్నారు.

రైతును రాజును చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం







తాండూర్‌లో సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న ఎమ్మెల్యే వినోద్, సీఎం వీడియోకాన్ఫరెన్స్‌ను వీక్షిస్తున్న జడ్పీ చైర్‌పర్సన్, మాజీ ఎమ్మెల్యే, ఇందారం రైతు వేదికలో వీక్షిస్తున్న ఎంపీ వంశీకృష్ణ

దండేపల్లి, జూలై 18: రైతులను రాజు చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేంసాగర్‌రావు అన్నారు. గురువారం ద్వారక రైతు వేదికలో పంట రుణమాఫీ సంబురాల్లో కలెక్టర్ కుమార్ దీపక్‌తో కలిసి ఎమ్మెల్యే పాల్గొన్నారు. రైతులతో కలిసి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ తిలకించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రైతాంగానికి రూ.2 లక్షల రుణమాఫీ చేస్తుండటంతో రైతులు ఎంతో ఆనందంగా ఉన్నారు. రైతు సంక్షేమం, వ్యవసాయ రంగ అభివృద్ధికి ప్రభుత్వం రైతు రుణమాఫీ పథకాన్ని అమలు చేస్తోందన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెర్రవేర్చుతున్నామన్నారు. కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న రైతు రుణమాఫీలో అర్హత గల రైతులకు వర్తించే విధంగా చర్యలు తీసుకొంటామన్నారు. ఎమ్మెల్యే, కలెక్టర్‌లకు మంగళహారతులు, ఎడ్లబండ్లతో స్వాగతం పలికారు. రైతులతో కలిసి సీఎం, మంత్రుల చిత్రపటాలకు క్షీరాభిషేకం చేశారు. రాష్ట్ర గిరిజనాభి వృద్ధి సంస్థ చైర్మన్ కోట్నాక తిరుపతి, లక్సెట్టిపేట మార్కెట్ కమిటీ చైర్మన్ దాసరి ప్రేమ్‌చందు, జిల్లా వ్యవసాయ అధికారి సురేఖ, లీడ్ బ్యాంకు మేనేజర్ తిరుపతి, నాయకులు, రైతులు పాల్గొన్నారు.

హాజీపూర్: గుడిపేట రైతువేదికలో రైతు రుణమాఫీ నిర్వహించారు. ఎమ్మెల్యే ప్రేంసాగర్‌రావు పాల్గొని సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. రవి, రాజేశ్వర్‌రావు, రాజమౌళి,బాలరాజు, శ్రీనివాస్, తిరుపతి, శ్రీనివాసరావు, పాల్గొన్నారు.

జైపూర్: రాష్ట్రంలోని ప్రతీ రైతును రుణ విముక్తి చేయాలన్నదే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ పేర్కొన్నారు. ఇందారం రైతు వేదికలో రేవంత్‌రెడ్డి వీడియో కాన్ఫరెన్స్‌ను నాయకులతో కలిసి వీక్షించారు. అనంతరం సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. ఎంపీ మాట్లాడుతూ 2022 మే 6న వరంగల్ డిక్లరేషన్ ద్వారా రాహుల్‌గాంధీ రైతులకు రూ.2లక్షల రుణ మాఫీ చేస్తారని మాట ఇచ్చారని, కాంగ్రెస్ ప్రభుత్వం నిలబెట్టుకుందన్నారు. రుణ మాఫీ పేరుతో కేసీఆర్‌లాగా మాటలు చెప్పి రైతులను మభ్యపెట్టడం లేదన్నారు. ఎంపీడీవో సత్యనారాయణ, ఏవో మార్క్‌గ్లాడ్‌స్టన్, ఎంపీవో శ్రీపతి బాపు, పీఏసీఎస్ చైర్మన్ గుండు తిరుపతి, నాయకులు సత్యనారాయణరెడ్డి, రిక్కుల శ్రీనివాస్‌రెడ్డి, వెంకటేశం, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



దండేపల్లిలో వీడియో కాన్ఫరెన్స్ వీక్షిస్తున్న ఎమ్మెల్యే పీఎస్సార్, కలెక్టర్

బెల్లంపల్లి(తాండూర్): రైతులకు లక్ష రూపాయల రుణమాఫీ సందర్భంగా తాండూర్ మండల కేంద్రంలో సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి ఎమ్మెల్యే గడ్డం వినోద్‌వెంకటస్వామి క్షీరాభిషేకం చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులకు ఇచ్చిన హామీ ప్రకారం ప్రభుత్వం రుణమాఫీ చేస్తుందన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి పాలనలో రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందన్నారు. అనంతరం రాజీవ్‌నగర్‌లో వన మహోత్సవంలో భాగంగా మొక్కలు నాటారు. మండల పరిషత్ కార్యాలయంలో 33మంది లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి, షాదీముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. అలాగే 15 మందికి సీఎం సహాయనిధి చెక్కులను అందజేశారు. ఆర్డీవో హరికృష్ణ, పాల్గొన్నారు.

బెల్లంపల్లి: ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు రైతు రుణమాఫీ హామీని కాంగ్రెస్ ప్రభుత్వం నెలబెట్టుకుందని ఎమ్మెల్యే గడ్డం వినోద్ అన్నారు. కన్నాల రైతు వేదికలో రుణమాఫీ సంబరాల్లో పాల్గొన్నారు. రైతులతో కలిసి సీఎం రేవంత్‌రెడ్డి ప్రసంగాన్ని వీక్షించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పడిన కొన్ని నెలల్లోనే హామీలను అమలు చేసి అన్ని వర్గాల ప్రజలకు న్యాయం చేసిందన్నారు. మూడు విడతల్లో పూర్తి స్థాయిలో రైతులకు రుణమాఫీ వస్తుందని, ఎవరు సందేహపడవద్దని సూచించారు. తహసీల్దార్ కార్యాలయంలో కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. ఆర్డీవో హరికృష్ణ మున్సిపల్ చైర్‌పర్సన్ జక్కుల శ్వేత, మాజీమార్కెట్ కమిటీ చైర్మన్ రాంచందర్, నాయకులు సూరిబాబు,స్వామి, పాల్గొన్నారు.

కోటపల్లి: రుణమాఫీ నిధులను రైతుల ఖాతాల్లో జమ కావడంతో రైతు వేదిక వద్ద నాయకులు, అధికారులు, రైతులు సంబరాలు జరిపారు. మాజీ ఎమ్మెల్సీ పురాణం సతీష్‌కుమార్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఇచ్చిన మాటకు కట్టుబడి హామీ నెరవేర్చారన్నారు. ఏవో మహేందర్, ఏఈ వెంకటేశ్వర్లు, మాజీ జెడ్పీటీసీ రాంరెడ్డి, రైతులు పాల్గొన్నారు.

నెన్నెల: చిత్తాపూర్ రైతువేదికలో సీఎం రేవంత్‌రెడ్డి సందేశాన్ని వీక్షించారు. ఇచ్చిన మాట ప్రకారం రూ. 2 లక్షల రుణమాఫీ చేశారని కొనియాడారు. మండల వ్యవసాయ అధికారి శ్రీకాంత్, ఏఈవోలు రాంచందర్, సుప్రజా, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గట్టు మల్లేష్, నాయకులు హరీష్‌గౌడ్, రమేష్, చెన్నోజు శంకరయ్య, తోట శ్రీనివాస్ పాల్గొన్నారు. గ్రామీణ బ్యాంకు వద్ద సీఎం, ఎమ్మెల్యే చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు.

భీమారం: భీమారం రైతువేదికలో సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి కాంగ్రెస్ నాయకులు క్షీరాభిషేకం చేశారు. అనంతరం వీడియోకాన్ఫరెన్స్ ద్వారా సీఎం ప్రసంగాన్ని వీక్షించారు. ఏఈవో అరరణ్‌కుమార్, ఎంపీవో శ్రీపతి బాపురావు, మండల స్పెషల్ ఆఫీసర్ చిన్నయ్య, రైతులు, నాయకులు పాల్గొన్నారు.

వేమనపల్లి: రైతులకు రుణమాఫీ చేసిన సందర్భంగా నీల్వాయి, ముల్కలపేట, కేతనపల్లి, గొర్లపల్లి, వేమనపల్లి గ్రామాల్లో కాంగ్రెస్ నాయకులు, రైతులు సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. బాణాసంచా కాలుస్తూ స్వీట్లు తినిపించుకున్నారు. మాజీ జెడ్పీటీసీ సంతోష్‌కుమార్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సాబీర్‌అలీ, నాయకులు పాల్గొన్నారు.

కన్నెపల్లి: కన్నెపల్లి రైతువేదికలో ప్రభుత్వం రైతులకు రుణమాఫీ చేసిన సందర్భంగా కాంగ్రెస్ నాయకులు, రైతులు సంబరాలు నిర్వహించారు. అనంతరం సీఎం వీడియోకాన్ఫరెన్స్ ప్రసంగాన్ని వీక్షించారు. ఎంపీడీవో గంగామోహన్, తహసీల్దార్‌శ్రావణ్‌కుమార్, నాయకులు నర్సింగరావు, రంగారావు, పాల్గొన్నారు.

మందమర్రిరూరల్: రైతును రాజును చేయడమే ప్రభుత్వ లక్ష్యమని జడ్పీ మాజీ చైర్‌పర్సన్ నల్లాల భాగ్యలక్ష్మీ, మాజీ ఎమ్మెల్యే ఓదెలు పేర్కొన్నారు. సండ్రోన్‌పల్లి రైతువేదికలో రైతులతో కలిసి సీఎం వీడియోకాన్ఫరెన్స్ వీక్షించారు.

జన్నారం: లోత్తొర్రెలో సీఎం రేవంత్‌రెడ్డి, ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జుల చిత్రపటాలకు నాయకులు, రైతులు క్షీరాభిషేకం చేశారు. మండల కేంద్రంలో ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించారు.

అధికార పార్టీలో వర్గ పోరు

చెన్నూరు, జూలై 18: రైతు రుణమాఫీ సంబరాలు చెన్నూరు పట్టణంలో వర్గపోరుతో నిలిచిపోయాయి. కిష్టంపేట రైతువేదిక వద్ద నాయకులు, అధికారులు, రైతులు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రైతులను ఉద్దేశించి ప్రసంగిస్తున్న వీడియో కాన్ఫరెన్స్ కార్యక్రమాన్ని వీక్షించారు. కాంగ్రెస్ పార్టీ నాయకుడు హేమంతరెడ్డికి పెద్దపల్లి ఎంపీ వంశీకృష్ణ ఫోన్‌చేసి సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేయాలని సూచించారు. ఆయన ఏర్పాట్లు చేస్తుండగా జెడ్పీ మాజీ వైస్‌చైర్మన్ మూల రాజిరెడ్డి అక్కడకు చేరుకుని జనం లేకుండా కార్యక్రమం చేస్తే పార్టీ పరువు పోతుందంటూ అడ్డు తగిలారు. దీంతో ఇరువురి నేతల మధ్య మాటా మాటా పెరగడంతో ఇరువర్గాల నాయకులు సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం చేయకుండానే వెనుదిరిగి వెళ్లిపోయారు.

జిల్లాలో భారీ వర్షం



భీమారంలో రోడ్డుపై నిలిచిన వర్షం నీరు

మంచిర్యాల, జూలై 18 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో వ్యాప్తంగా బుధ, గురువారాల్లో వర్షం కురుస్తోంది. గడిచిన 24 గంటల్లో 7.8 మిల్లీమీటర్ల సగటు వర్షపాతం నమోదైంది. ఉదయం నుంచి వాతావరణం మబ్బులు పట్టి జల్లులు పడ్డాయి. గురువారం సాయంత్రం జిల్లా అంతటా భారీ వర్షం కురిసింది. నస్పూర్ మండలంలో గరిష్ఠంగా 19.3 మిల్లీమీటర్ల వర్షం కురవగా జైపూర్ మండలంలో 15.4, దండేపల్లి 12.8, చెన్నూరు 12.7, మంచిర్యాల జిల్లా కేంద్రంలో 9.2, తాండూరు మండలంలో 8.0 మిల్లీమీటర్ల వర్షం నమోదైంది.

ఎల్లంపల్లిలో పెరుగుతున్న నీటిమట్టం

రెండు మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలకు హాజీపూర్ మండలం గుడిపేట సమీపంలోని ఎల్లంపల్లి ప్రాజెక్టులో నీటిమట్టం క్రమంగా పెరుగుతోంది. ప్రాజెక్టులోకి ఎగువ నుంచి 2479 క్యూసెక్కుల నీరు వచ్చి చేరుతోంది. ప్రాజెక్టు సామర్థ్యం 148 మీటర్లుకాగా, 20.175 టీఎంసీలు ఉంది. గురువారం సాయంత్రం 6 గంటల వరకు 140.25 మీటర్లు, 5.199 టీఎంసీలు అందుబాటులోకి వచ్చింది. ప్రాజెక్టు నుంచి 331 క్యూసెక్కుల నీటిని హైదరాబాద్‌లోని మెట్రోపాలిటన్ వాటర్ స్కీం కోసం విడుదల చేస్తున్నారు.

భీమారం: మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల్లో గురువారం భారీ వర్షం కురిసింది. మధ్యాహ్నం 3 గంటలకు ప్రారంభమైన వర్షం సాయం త్రం 6 గంటలకు ఏకధాటిగా కురిసింది. దీంతో చెరువులు నీటితో నిండుకున్నాయి. గొల్లవాగు ప్రాజెక్టులోకి నీరు వస్తుందని రైతులు ఆనందం వ్యక్తం చేశారు. మండల కేంద్రంలోని హైవేపై రెండు ఫీట్ల వరకు నీరు నిలిచిపోవ డంతో వాహనదారులు ఇబ్బందులు పడ్డారు. రోడ్డు నిర్మిం చినప్పుడు రోడ్లకిరువైపులా వేసిన డ్రైనేజీకి ఏర్పాటు చేసిన పైపులు సరిగ్గా లేకపోవడంతో నీరు నిలుస్తుందని స్థాని కులు పేర్కొంటున్నారు. సంబంధిత అధికారులు స్పందించి హైవే రోడ్డుపై నీరు నిలువకుండా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

నస్పూర్: నస్పూర్ గురువారం మధ్యాహ్నం నుంచి మోస్తారుగా వర్షం పడింది. బుధవారం రాత్రి 8 గంటల నుంచి గురువారం ఉదయం 8 గంటల వరకు 20.0 మీల్లి మీటర్ల వర్షం కురియగా గురువారం మధ్యాహ్నం నుంచి సాయంత్రం వరకు 5.0మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది. బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ప్రభావం వలన సాయంత్రం ఆరు గంటల నుంచి భారీ వర్షం కురుస్తోంది.

చెన్నూరు: చెన్నూరులో భారీ వర్షం కురిసింది. ఉరుములు, మెరుపులతో వర్షం పడడంతో లోతట్టు ప్రాంతాలు జలమయయ్యాయి. నాలాల్లోని నీరు రహదారులపై ప్రవహించడంతో రోడ్లన్నీ కంపు కొట్టాయి. దీంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు.

ఏసీసీ: మంచిర్యాల జిల్లా కేంద్రంలో గురువారం భారీ వర్షం కురిసింది. దీంతో రోడ్లన్నీ జలమయంగా మారాయి.

ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలి



ఎమ్మెల్యే వివేక్ ఇంటి ఎదుట ధర్నా చేస్తున్న ఆశావర్కర్లు

ఏసీసీ, జూలై 18: అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయాలని ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి శోభ, పద్మ, విజయలక్ష్మీ, సరోజలు అన్నారు. ఆశా వర్కర్ల డిమాండ్లు నెరవేర్చాలని రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు గురువారం జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యేలు కొక్కిరాల ప్రేంసాగర్‌రావు, గడ్డం వివేకానంద ఇండ్ల ఎదుట ధర్నా చేపట్టారు. వారు మాట్లాడుతూ ఆశా వర్కర్లు కనీస వేతనాలకు నోచుకోకుండా అధిక పనిభారంతో ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఎన్నికల ముందు మేనిఫెస్టోలో ఆశా వర్కర్లకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేర్చడం లేదన్నారు. ఆశా వర్కర్లకు నెలకు రూ. 18 వేల స్థిర వేతనం, ఈఎస్ఐ, పీఎఫ్, ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. బీమా రూ.50 లక్షలు, పించన్ నెలకు రూ.10 వేలు, రిటైర్‌మెంట్ బెనిఫిట్స్ కింద రూ.5 లక్షలు అందించాలని డిమాండ్ చేశారు. పెరిగిన వేతనాలను ఏరియర్స్ రూపంలో వెంటనే చెల్లించాలన్నారు. లెప్రసీ, పోలియో, ఎన్నికల విధులు, పరీక్షల డ్యూటీల బిల్లులను చెల్లించాలన్నారు. సీఐటీయూ జిల్లా కార్యదర్శి దుంపల రంజిత్‌కుమార్ మాట్లాడుతూ ఆశా వర్కర్ల సమస్యలు పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందన్నారు. ఆశాలకు నష్టం కలిగించే అర్హత పరీక్షను రద్దు చేయాలన్నారు.రాణి, హైమావతి, మమత, లక్ష్మీ, కవిత, భారతి, ఉదయ, గీత, పద్మ తదితరులు పాల్గొన్నారు.